
నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
సోమవారం | జనవరి 08, 2024 | www.navatelangana.com

గ్రామాల చుట్టూ వెంచర్లే



బాలానగర్ : పట్టణాలలో మండ లాలలోగ్రామాలలో వెంచర్లు ఏర్పాటు చేయటంతో మూగజీవాల సైతం మేత కోసం పలు ఇబ్బందులు పడుతున్నాయి. గొర్రె కాపరులకు గత ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేసింది మేత పెంచడానికి బంజరు భూములను చూపలే అన్ని వెంచర్లే కావడంతో గొర్రె కాపర్లు మేత కోసం పలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో చుట్టుముట్టు గుట్టలను కంకర మిషన్లకు లీసు ఇవ్వడంతో బ్లాస్టింగ్ తో చేయటంతో గొర్రె కాపర్లు గుట్టలవైపు వెళ్ళటం లేదు. గ్రామాలలో సాగు భూములను వెంచర్లు ప్లాట్లు చేయటంతో వ్యవసాయం కాస్త తగ్గినట్లు అయ్యింది. దీంతో సాగు భూముల సైతం వెంచర్ అవుతున్నాయి ఎటు చూసినా ప్లాట్లు వెంచర్లు గ్రామాల చుట్టూ కనిపిస్తున్నాయి.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- మిడ్జిల్
మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో 2003 / 2004 సంవత్సరంలో చదువుకుంటున్న విద్యార్థులు మండలంలోని వేముల గ్రామానికి చెందిన ఆవుల మల్లేష్ అనారోగ్యానికి గురై గత మూడు రోజుల క్రితం మృతి చెందడంతో మృతిని కుటుంబ సభ్యులకు 30000 రూపాయలు ఆర్థిక సాయం ఆదివారం అందజేసినట్లు మాసం బాబా తెలిపారు., గతంలో కూడా మిత్రుడు మల్లేష్ హాస్పిటల్ లో వున్నప్పుడు వారికి మెరుగైన వైద్యం అందాలని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.54 వేలు అందించారు. .ఈ కార్యక్రమంలో ,పాండు ప్రకాష్ గౌడ్, రామాంజనేయులు గౌడ్, బాల గౌడు, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల లో విషాద ఛాయలు.

- ఆ కూతురికి తండ్రి అంటే ఎంతో ప్రేమ..
- తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక..
- తండ్రి అంత్యక్రియల సమయంలో కుప్పకూలి కూతురు మృతి





తండ్రీ మరణము తట్టుక

నవతెలంగాణ- బాలానగర్
చిన్ననాటి నుంచి ఆ తండ్రి కూతుర్లకు ఒకరంటే ఒకరికి అమితమైన ప్రేమానురాగాలు వీళ్ళ ప్రేమను చూసినా.. విధి కి కళ్ళు పుట్టిందేమో.. ఓర్చుకోలేక పోయింది. అందుకేనేమో వారి మరణాన్ని కూడా ఒకేసారి లిఖించింది. తండ్రి మరణాన్ని చూసి తండ్రి అంత్యక్రియల సమయంలో కుప్పకూలి కూతురు కూడా మృతి చెందిన ఘటన పలువురిని కంటతడి పెట్టించిన ఘటన ఆదివారం జడ్చర్ల మున్సిపాలిటీలో చోటుచేసుకున్నది.

జడ్చర్ల పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన దామోదర్ (82) శనివారం రాత్రి అకాల మరణం చెందారు. దీంతో చిన్ననాటి నుంచి తన తండ్రి ప్రేమను తనకు మాత్రమే సొంతం చేసుకున్న కూతురు సునీత(52) తండ్రి మరణాన్ని తట్టుకోలేక ఆదివారం అంత్యక్రియల సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో కుటుంబీకులు హుటాహుటిన జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే కూతురు సునీత మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. దీంతో ఒకరి అంత్యక్రియలో పాల్గొనడానికి వచ్చిన బంధువులు మరొకరి మరణాన్ని చూడడం పలువురి హృదయాలను కలచివేసింది. తండ్రి కూతుళ్లు ఒకరంటే ఒకరికి ప్రాణంగా ఉండే వారని దీంతో తండ్రి మరణాన్ని తట్టుకోలేక కూతురు కూడా మరణించడం పలువురిని కంటతడి పెట్టించింది. కాగా జడ్చర్ల పట్టణంలోని సాయి నగర్ నివాసం ఉంటున్న కూతురు సునీత నారాయణపేట జిల్లా మక్తల్ మండలం రుద్రసముద్రం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయురాలుగా పనిచేస్తోంది. తండ్రి కూతుళ్ళ ప్రేమను తట్టుకోలేని విధి కూడా వారి మరణాన్ని ఒకేసారి లిఖించిందేమో అన్నట్టుగా ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. తండ్రి కూతుర్ల మరణ వార్త జడ్చర్ల పట్టణం వ్యాప్తంగా తెలియడంతో పలువురు విచారం వ్యక్తం చేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

సామాన్యులకు దక్కని
సన్నబియ్యం

- క్వింటాలు 7వేలకు చేరిన సన్న బియ్యం
- రిటైల్ ధర కిలో రూ100 రూపాయలకు పైనే
- నెల రోజుల్లో రూ. 800 నుంచి రూ.వెయ్యి పెరుగుదల..
- వేసవిలో మరింత పెరిగే అవకాశం



సామాన్యులకు అందని సన్నాలు. ఖరీఫ్ సీజన్ లో సన్న బియ్యం క్వి.రూ. 5000 నుండి 7వేలకు చేరు కున్నాయి. దీంతో సామాన్య ప్రజలు నిరుద్యోగులు సన్నబియ్యానికి దూరమవుతున్నారు. హంసబియ్యంతో కాలం గడిపే రోజులు వచ్చాయి. ప్రధానంగా దళారీ వ్యాపారులు రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేసి కొరత సృష్టిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు మార్కెట్లో సన్నాల కొనుగోలు అమ్మకాలపై దృష్టి సారించాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

నవతెలంగాణ
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి
బియ్యం ధరలు పేద, మధ్య తరగతి ప్రజలకే కాదు చిరు ఉద్యోగులకు సైతం పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. రెండు, మూడు నెలల క్రితం వరకు మామూలుగానే ఉన్న ధరలు అమాంతం పెరగడంతో ఇబ్బంది పడుతున్నారు. దొడ్డు బియ్యం తినలేక, సన్న బియ్యం కొనలేక ఒక పూట పస్తులుండే పరిస్థితి దాపురించింది.గతంలో క్వింటాలు సన్న బియ్యానికి రూ.4వేల నుంచి రూ.4500 వరకు ఉండగా, ప్రస్తుతం రూ.6వేల నుంచి రూ.7 వేల వరకు చేరింది. దీంతో సామాన్యులు సన్నబియ్యాన్ని కొనలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బియ్యం ధరలను అదుపు చేసి, సామాన్యులకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.



గత నెల రోజులతో పోలిస్తే ప్రస్తుతం బియ్యం ధరలు అమాంతం రెట్టింపు పెరిగి సామాన్యులు తినలేని దుస్థితి వచ్చింది. క్వింటాలుకు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు పెరగడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతేడాదితో పోలిస్తే పాత, కొత్త బియ్యానికి బాగా డిమాండ్ పెరిగింది. పెరిగిన బియ్యం ధరలతో రైతులు పండించిన ధాన్యానికి ధరలు విపరీతంగా పెరిగాయి. అయితే దళారులు కొనుగోలు చేసిన తర్వాత ధరలు పెరగడంతో సామాన్యులకు సన్నాలు సరసమైన ధరలకు లభించడం లేదు. ఖరీదులో సాగుచేసిన వరి పంటపై తుఫాను దెబ్బ పడింది. దీంతో వరి సాగు సగానికి పడిపోయింది. దీనికి తోడు ఇతర రాష్ట్రాల్లో ధాన్యానికి డిమాండ్ ఉండడంతో ఎగుమతులు ఎకువయ్యాయి. పాలకుల విధానాల వల్ల బియ్యం ధరలకు ఒకసారిగా రెకలొచ్చాయి. ఈ సీజన్లో గ్రేడ్ 'ఏ' రకానికి రూ.2203, కామన్ గ్రేడ్ రకానికి రూ.2,183 ప్రభుత్వం మద్దతు ధర ఇస్తున్నది.

ఇక ప్రైవేట్ వ్యాపారులు క్వింటాలు ధాన్యానికి రూ.3100 నుంచి రూ.3200 వరకు కొనుగోలు చేస్తు న్నారు. కొంతమంది వడ్ల వ్యాపారులు పొలాల వద్దకే వచ్చి డబ్బులు ఇచ్చి మరి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. మూడు నెలల క్రితం వరకు నార్మల్‌గా ఉన్న బియ్యం ధరలు ఒకసారిగా పెరగడంతో పేద ప్రజలకు ఎంతో ఇబ్బందిగా మారింది. ఏకంగా క్వింటాలుకు రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు పెరగడంతో ప్రజలు ఉకిరిబికిరవుతున్నారు. విజయమసూరి కొత్త బియ్యానికి క్వింటాలు రూ.4500 నుంచి రూ.4800 వరకు, పాత బియ్యానికి రూ.5800 నుంచి రూ.6200, ఆర్ఎన్ఆర్ బియ్యానికి కొత్త వాటికి రూ.5200 నుంచి రూ.5500 వరకు ఉండగా పాత బియ్యానికి రూ.6,500 నుంచి రూ.6,800 వరకు పెరిగింది. జై శ్రీరామ్ కొత్త బియ్యానికి రూ.6000 నుంచి రూ.6200 వరకు, పాత బియ్యానికి రూ.7500 నుంచి రూ.7800 వరకు ప్రస్తుతం ధరలు ఉన్నాయి. దీంతో సన్నబియ్యం కొనాలంటే జనం జంకుతున్నారు.

పెరిగిన ధరలను అదుపు చేయాలి



గతంలో ఎప్పుడూ లేనివిధంగా బియ్యం ధరలు అమాంతం పెరిగాయి. గతంలో సన్న బియ్యం క్వింటాలుకు రూ.4వేల నుంచి రూ.4,500వరకు ధర ఉండేది. ఈ ఏడాది రూ.6వేల నుంచి రూ.7వేల వరకు ధర పలుకుతున్నది. అంటే సుమారు రూ.2వేల నుంచి రూ.3వేల వరకు ధర పెరిగింది. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పేద కుటుంబాలైతే సన్నబి య్యం తినే అవకాశం లేకుండా పోతున్నది. ప్రభుత్వం బియ్యం ధరలను అదు పు చేయకపోతే పేదలు మూడు పూటలా అన్నం తినే అవకాశం ఉండదు.
ఎ.రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి
మహబూబ్ నగర్

రాష్ట్రంలో లంకె బిందెలు కాదు ఖాళీ బిందెలే

- గత పాలకుల అవినీతిపై శంకరావమే కాంగ్రెస్ గెలుపు
- 90 రోజులలో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం
- పట్టు బిగిస్తున్న ప్రజా పాలన
- నవ తెలంగాణ డైరీ ఆవిష్కరణ సందర్భంగా పెద్ద కొత్తపల్లి ఎంపీపీ ప్రతాప్ గౌడ్ తో ప్రత్యేక మూఖాముఖీ ..



ముఖాముఖి

గత పాలకుల అహంకారపూరిత ధోరణి అవినీతి అక్రమాలపై ఎక్కుపెట్టిన శంఖారావమే కాంగ్రెస్ గెలుపు. గత పాలకులు చేసిన నిర్వాహకమే నేడు రాష్ట్రం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు నిధులు లేక దివాలా తీశాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత లంకె బిందెలు దర్శనమిస్తాయి అనుకున్న కాంగ్రెస్ నాయకులకు ఖాళీ బిందెలు చేతికి వచ్చాయి. అయినా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను 90 రోజులలో అమలు చేసి తీరుతుంది. గత పాలకుల వైఫల్యాలు ఎండగడుతూ రాష్ట్రాన్ని పురోగమన దిశలో నడిపిస్తామని పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు నవ తెలంగాణ డైరీ ఆవిష్కరణలో భాగంగా ఆయన ముఖాముఖి.
నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ: జర్నలిజం పట్ల మీ అభిప్రాయం ?
సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నే జర్నలిజం పట్ల గౌరవం విలువలు ఉండేవి. బీఆర్ఎస్ అధికారం చేపట్టిన తర్వాత జర్నలిజం పాతాళ లోకానికి నెట్టివేయబడ్డది. జర్నలిస్టులకు గౌరవం లేకుండా పోయింది. నవతెలంగాణ వంటి పత్రికలు ప్రజా సమస్యలను వెలుగుతీస్తూ ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు. పదేండ్ల కాలంలో జర్నలిస్టులు పత్రికారంగం సంక్షోభంలోకి నెట్టివేయబడ్డారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పాలనలోనే జర్నలిస్టులు గౌరవించబడ్డారన్న విషయం గుర్తించుకోవాలి.

నవతెలంగాణ : కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల మీరు ఎలా ఫీల్ అవుతున్నారు ?
సూర్య : 2023 లో శాసనసభకు జరిగిన ఎన్నికల సందర్భంగా పత్రికలన్నీ అధికార పార్టీ వైపు ఉన్నాయి. పోలీసు వ్యవస్థ జిల్లా రాష్ట్ర అధికారులు అంతా ఒకటైన కాంగ్రెస్ గెలుపును ఆపలేకపోయారు. ఇంకా కొన్ని సీట్లు వచ్చి ఉండేవి. అధికార పార్టీ విసిరిన పాచికల వల్ల సీట్లు తగ్గాయి. టిఆర్ఎస్ నాయకుల అధికార దాహం వారు వ్యవహరించిన నియంతృత్వ విధానాలు అహంకారమే వారిని ఓడించింది. మహబూబ్నగర్ వనపర్తి నాగర్ కర్నూల్ అచ్చంపేట వంటి కీలక స్థానలు ఓడిపోవడం బీఆర్ఎస్‌కు చంప పెట్టు అయింది. తెలంగాణలోని ఆస్తిపరుడైనప్పటికీ డబ్బు ప్రభావం ఇక్కడ పనిచేయలేదు. ఆత్మగౌరవం కింద డబ్బు బలాదూర్ అని తేలింది. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ వల్ల ఎంత ఇబ్బంది పడ్డారో మొన్న జరిగిన ఎన్నికల ఫలితాలు తెలియజేస్తున్నాయి.

నవతెలంగాణ : జూపల్లి కృష్ణారావు ప్రభావం ఎన్నికలపై ఏ మేరకు పడింది ?
సూర్య : మా నాయకుడు జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ లోకి వచ్చిన తర్వాత ఆ పార్టీకి జవసత్వాలు ఏర్పడ్డాయి. బొగ్గులేటి జూపల్లి లేకుండా కాంగ్రెస్ గెలుపు లేదు. తెలంగాణ ప్రజల నాడి తెలిసిన వ్యక్తిగా జూపల్లి ప్రభావం ఈ రాష్ట్రంపై ఉంది. ప్రజల మనస్తత్వం వారు ఏది కోరు కోరుకుంటారో ఆయనకు గుర్తు. అందుకే అశ్వవర్ధన్ రెడ్డి పై అతి సునాయాసంగా గెలిచారు. మాదాసి కురుమ 98 జీఓ లపై బీరం హర్షవర్ధన్ రెడ్డి దాటవేత ధోరణి ప్రదర్శించాడు. సమస్యలు పరిష్కారం చేయకుంటే రాజీనామా చేస్తానన్న బీరం హర్షవర్ధన్ రెడ్డి పదవిని పట్టుకుని వేలాడాడు. అందుకే కొల్లాపూర్ పజలు జూపల్లికి పట్టం కట్టారు. నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు సంపూర్ణంగా పనిచేశారు. కొల్లాపూర్ ప్రజలు విశ్వాసంగా ఓటేశారు. అందుకే కాంగ్రెస్ గెలుపు అతి సునాయసంగా మారింది.

నవతెలంగాణ : పాలమూరు రంగారెడ్డి లో జరిగిన అవినీతి తదితర అంశాలపై విచారణ జరిపిస్తారా ?
సూర్య : తప్పనిసరిగా విచారణ ఉంటుంది. పాలమూరు రంగారెడ్డి పనులపై అవినీతి బండారాన్ని బయటపెడతాం. పనులు నిర్వహిస్తూనే పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా వచ్చేలా కేంద్రాన్ని కోరుతాం. పాలమూరు రంగారెడ్డి పనులలో భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించడంలోనూ వివక్ష కనపరిచారు. జూపల్లి వర్గీయులకు ఒకలాగా బీరం వర్గీయులకు మరోలాగా పరిహారం ఇప్పించారు. 95 శాతం మంది నిర్వాసితులకు అన్యాయం జరిగింది. బావాచుపల్లి కుడికిల్ల ఎల్లూరు గ్రామాల ప్రజలకు తెలుసు అవినీతి అక్రమాలు. ఐదు సంవత్సరాల నుండి మోసం చేస్తూనే ఉన్నారు. ధనిక రాష్ట్రాన్ని తీర రాష్ట్రంగా మార్చారు .

నవతెలంగాణ : ఖాళీ బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తారు..?
సూర్య: సీఎం యొక్క పనితనాన్ని బట్టి ఆదాయం వస్తుంది. దీనికి ఎంత ఖర్చు పెట్టాలో ఆలయం ఎక్కడ నుండి రాబట్టాలో కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తుంది. రాష్ట్రం ఏర్పడినప్పుడు దళిత రాష్ట్రంగా ఉండేది. అవినీతి పాలకుల వల్ల ఖాళీ అయింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి నుంచి మొదలు పెట్టాలి. ధనిక రాష్ట్రంలో కేసీఆర్ చెమటోడ్చింది ఏమీ లేదు. ఖాళీ బడ్జెట్ ఉన్న తెలంగాణలో ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి చెమటోడ్చాలి. ఎవరు ఎన్ని విమర్శలు చేసిన ప్రస్తుతం వచ్చే పది ఏండ్ల పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది.

నవతెలంగాణ :గతంలో సంక్షేమ పథకాలు ఇవ్వని కాంగ్రెస్ ను ఎలా నమ్మాలి ?
సూర్య : గతంలో కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసింది. ఉచిత విద్యుత్తు ఆరోగ్యశ్రీ ఉచిత రేషన్ కాంగ్రెస్ పుణ్యమే. నాడు కట్టిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప టిఆర్ఎస్ కొత్తగా నిర్మించింది ఏమీ లేదు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయలేదు. డీఎస్సీ మాట ఎత్తలేదు. టీఎస్పీఎస్సీని లీకేజీ కేంద్రంగా మార్చారు. నోటిఫికేషన్లు వేసిన తప్పులు తడుకగా ఉంచారు. దీంతో అనేకమంది నష్టపోయిన సందర్భాలున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ఒక్కొక్క హామీని అమలు చేస్తూ మా యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకుంటాం.

అంగన్వాడీల పోరాటం విజయవంతం కావాలి : సీఐటీయూ

నవ తెలంగాణ మహబూబ్ నగర్
ప్రజాస్వామ్యవాదులు అభ్యుదయవాదులు పార్టీలు ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాలని పోరాడే శక్తులకు అండగా నిలబడాలని అంగన్వాడీల పోరాటం విజయవంతం కావాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. ఆంధ్రప్రదేశ్లో గత 27 రోజులుగా అంగన్వాడీ టీచర్లు సహాయకులు జీతాలు పెంచాలని, గ్రాటిటీ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలుపరచాలని.డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై యస్మా చట్టాన్ని ప్రయోగించడాన్ని సిఐటియ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంల్లోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసి తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని అంగన్వాడీలకు అన్ని రకాల వసతులు సౌకర్యాలు కల్పిస్తామని వారికి ఆశలు చూపి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడిచినప్పటికీ జీతాలు పెంచకపోవడాన్ని నిరసిస్తూ విదిలేని పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ సంఘం వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపట్టారని. సమ్మె చేస్తున్నా అంగని వాడిలపై లాటిచార్జిలు, కేసులు బనాయించిన వెనక్కి తగ్గకుండా పోరాడుతున్న అంగన్వాడీలపై యస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గ క రామైన చర్య అని. ప్రజాస్వామ్య పద్ధతిలో ట్రేడ్ యూనియన్ చట్టబద్ధంగా పోరాడుతున్న వారిపై యస్మా చట్టాన్ని ప్రయోగించడం అంటే నియంతృత్వంలోకి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వెళ్లిందని. దీన్ని ప్రజాస్వామ్యవాదులు అభ్యుదయవాదులు పార్టీలు ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాలని పోరాడే శక్తులకు అండగా నిలబడాలని అంగన్వాడీల పోరాటం విజయవంతం కావాలని వారికి సంఘీభావం తెలిపారు.

ఉత్సాహంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

- పాల్గొన్న జికే షోటోకాన్ ఫౌండర్ జి. కృష్ణయ్య



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఆదివారం జీకే షోటోకాన్ కరాటేడూ ఇండియా సీనియర్ మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. జీకే మాస్టర్ షోటోకాన్ ఫౌండర్ జి.కృష్ణయ్య బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్ గా వ్యవహరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఫౌండర్ జి.కృష్ణయ్య మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపొందుతుందన్నారు. జీకే షోటోకాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే మార్షల్ ఆర్ట్ లో శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. జీకే షోటోకాన్ విద్యార్థులు జాతీయస్థాయిల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ మాస్టర్ శివకుమార్ మాట్లాడుతూ మంచి ఫిట్నెస్ కోసం, ఆరోగ్యం కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేయాలని కోరారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించే విద్యార్థులు చదువులో కూడా ముందుంటారని తెలిపారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షలో 22 మంది విద్యార్థులు ఎల్లో, 16 మంది ఆరెంజ్, 14 మంది బ్లూబెల్టు. 12 మంది మెరూన్, 15 మంది బ్రౌన్ బెల్టులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీపీ రఘుపతి, డాక్టర్ ఖాజామైనదీన్, బాలకృష్ణ, రామాంజనేయులు, ఇన్స్ట్రక్టర్ శ్రీధర్, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు అఖిలేశ్వర్ రెడ్డి, పవన్, మహిమాన్విత, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అంతరాలు లేని విద్య కావాలి

- చదువుకోవడం అందరి హక్కు
- పేద వర్గాలకు దూరం చేయొద్దు
- అంతరాలు లేని సమాజ స్థాపనే సావిత్రి బాయి పూలే కి మనమిచ్చే ఘనమైన నివాళి.
- టీఎస్‌యూటీఎఫ్...



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
అంతరాలు లేని విద్య కావాలి. సమాజంలో సమానత్వం రావాలని ,చదువు అందరి హక్కుని, పేద వర్గాలకు దూరం చేయొద్దని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె. రవికుమార్ లు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సావిత్రి బాయి పూలే 193 వ జయంతి వారోత్సవాల సందర్భంగా ఆదివారం ఉదయం యు. టి. ఎఫ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మహిళల విద్యకు, మహిళా హక్కుల కోసం అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తి అని ఆమె ఆశయాలను కొనసాగించాలంటే నేడు అంతరాలు లేని విద్య కావాలన్నారు. అందరికీ చదుకునే హక్కుఉందని ప్రభుత్వ విధానాల వల్ల పేద వర్గాలకు విద్య దూరం కాకూడదని అన్నారు.ఈ సమావేశానికి టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి గారు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డబ్లూ హేమలత,రాష్ట్ర కమిటీ సభ్యులు సృజన, శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శులు కె. శివరాజ్,అజయ్, జిల్లా కమిటీ సభ్యులు జయంతి, జావెద్, నాగవేణి మరియు ఉపాధ్యాయులు భారతి, మాధురి, శ్వేత,ముషీరా ఫాతిమా, సుల్తానా బేగం,వెంకటేష్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గురుకుల మెటీరియల్ పంపిణీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి
నాగర్ కర్నూల్ పట్టణంలోని సింగిల్ విండో హాల్లో తెనుగోళ్ల విద్యావంతుల వేదిక అధ్యక్షుడు డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉచిత గురుకుల మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంగనమోని కిరణ్,మత్స్య సహకార సంఘాల జిల్లా చైర్మన్ వాకిటి ఆంజనేయులు గారు ,పోల్దాస్ రాము, బీసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గారు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య ప్రధానమైనదని, విద్యను ముందుగా అందుకున్న జాతులు అభివృద్ధి చెందాయని, తెలుగోల్ల కులం ఇప్పటికీ ఉన్నత విద్యను అందుకోలేదని అన్నారు.జిల్లాలోని నాలుగు తాలు కాల్లో ఉచిత కోచింగ్ ప్రారంభిస్తున్నామని తెలిపారు.అనంతరం తెనుగోళ్ల విద్యావంతుల వేదిక నుండి పెబ్బేటి మిద్దె బాలయ్య బక్కమ్మల స్మారకార్థం విద్యార్థులకు ఉచిత గురుకుల మెటీరియల్‌ను అందించారు.ఈ కార్యక్రమంలో సాతాపూర్ శివప్రసాద్,గూళ్ల చెన్నకేశవులు రాములు, సల్కర్ పేట సర్పంచ్ చంద్రకళ,బెస్త నిరంజన్, బోల కృష్ణయ్య కొండమోని రాజు,బాలరాజు, శివయ్య. వివిధ సొసైటీల అధ్యక్షులు ఆంజనేయులు,రాములు,వెంకటేష్ పాల్గొన్నారు.





దుబ్బ తండా వాసికి పి హెచ్‌డి పట్టా..

నవ తెలంగాణ- వెల్దండ
వెల్దండ మండలం పోచమ్మ తండా గ్రామపంచాయతీ దుబ్బ తండాకు చెందిన రాత్లావత్ జ్యోతి అనంతపూర్ జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో శనివారం జరిగిన కన్వకేషన్ లో వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి. రంగ జనార్ధన్ చేతుల మీదుగా పి హెచ్ డి పట్టా అందుకున్నారు. జ్యోతి ప్రస్తుతం ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూ పిహెచ్ డి చదువును పూర్తిచేసిన ఆమెకు మండల గిరిజనులు అభినందనలు తెలిపారు. భర్త రాజరం సహకారంతోనే పిహెచ్‌డి పట్టా పొందగలిగనని ఈ జ్యోతి పేర్కొన్నారు.

నవతెలంగాణ 2
వనపర్తి
సోమవారం | జనవరి 8, 2024 | www.navatelangana.com

దరఖాస్తుదారుని పూర్తి వివరాలు పొందుపర్చాలి

• ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఊట్కూర్ : దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారుడి పూర్తి వివరాలు పొందపర్చాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందే విధంగా చూడాలని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు . మక్తల్ పట్టణంలోని మున్సిపాలిటీ కేంద్రంలో జరిగి అభయహస్తం ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ ఏర్పాట్లను తనిఖీ చేశారు. నమో దు చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బందితో పాటు కాంగ్రెస్ నాయకులు రవికుమార్ , గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి ..!

• ఇబ్బందుల్లో ప్రయాణికులు, వాహనదారులు



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల పరిధిలోని ధరూర్ నుంచి గుడందొడ్డికి వెళ్లే రహదారి గోతుల మయంగా మారి అధ్వానంగా తయారైంది. దీంతో తీవ్ర ఇబ్బం దులు పడుతున్నామని ప్రయాణికులు, వాహన దారులు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్నేళ్ల కిందట నిర్మాణం చేసిన రోడ్డుకు మర మ్మతులు చేపట్టకపోవడంతో రహదారి గుంతల మయంగా మారిందని ప్రయా ణికులు వాపోతున్నారు. రోడ్డు అధ్వానంగా తయారైనప్పటికీ ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో రోడ్డు గుంతలుగా ఏర్పడి ప్రయాణించలేని పరిస్థితి దాపురించిందని ప్రయాణికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

• క్రికెట్ టోర్నీ ప్రారంభం
• ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి



పెబ్బేరు : క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిళ్లలో ఏర్పాటు చేసిన సీసీఎల్ చెలిమిళ్ల క్రికెట్ లీగ్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు బీసీ కాలనీ మూడో వార్డులో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, ఆర్గనైజర్ శివ,దూపం సర్వేష్, కౌన్సిలర్ అశ్విని సత్యా నారాయణ, మాజీ డైరెక్టర్ రాములు, రాములు యాదవ్, బీరం రాజశేఖర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి , సునీల్ కుమార్, వినయ్, శివాసాయి, రాజు, రాజా గౌడ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వనపర్తి రూరల్ : జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లోని హరిజన వాడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999- 2000 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు 23 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అప్పట్లో చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు నారాయణరెడ్డి , బలరామమూర్తి , రాములు , వర లక్ష్మి, శమీమ్ ప్రకాష్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులైన మేము మీకు విద్య బుద్ధులతో పాటు సమాజంలో ఏ విధంగా మెలగాలే అనే అంశాలను మాత్రమే మీకు బోధించామని, వాటితో పాటు పెద్ద చదువులలో ఎన్నో ఎక్కువ విషయాలు నేర్చుకుని ఒక్కొక్క పొజిషన్లో ఉండటాన్ని మేము గర్విస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



ఆత్మకూరు : పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు. ఆదివారం అమరచింత మున్సిపాలిటీలో మక్తల్ ఎమ్మెల్యే పట్టణంలోని మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలువురు కస్తూరిబా గాంధీ హై స్కూల్ కు రోడ్డు, డంపింగ్ యార్డ్, నిర్మాణం, చెరువుకు నీరు, ఆసుపత్రి అభివృద్ధి చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, టీపీ సీసీ అధికార ప్రతి నిధి, రాష్ట్ర గౌడ్ సంఘం చైర్మన్ కే నాగరాజు గౌడ్, కాంగ్రె స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, మండల అధ్యక్షులు మహేందర్రెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఆరుణ్ కుమార్, నాయకులు విష్ణు, లక్ష్మీకాంత్ రెడ్డి ,ప్రకా ష్ ,శ్యామ్, తులసిరాజు ,విష్ణు, రహమతుల్ల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధార్థరెడ్డి జన్మదినం



ఆత్మకూరు : అమరచింత ,మక్తల్ మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు దయాకర్ రెడ్డి కుమారుడు సిద్దార్థరెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో రోడ్డు భవనాల అతిథి గృహం నందు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, ఆయన అభిమానులు గాలి పంపు శ్రీనివాసులు, బాలకృష్ణారెడ్డి ,శ్రీనివాసరావు, దేవరపల్లి కురుమన్నసతీష్, మేడిపల్లి నరసింహ గౌడ్, జూరాల నరసింహులు గౌడ్,మహిమూద్, పెద్ద నరసింహులు, టాంకి ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

పెబ్బేరు : మండలంలోని రాంపురం గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా గోపాల్ సతీమణి కుమారులు నవీన్ ప్రవీణ్ లు ఆదివారం విద్యార్థినీ, విద్యార్థులకు బ్యాగులు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.గ్రామంలో ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద టీఆర్ఎస్ నాయకులు స్నేహితులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, పెంచికల పాడు, సర్పంచ్ గోవింద నాయుడు, నాయకులు రాజశేఖర్, మజీద్, సత్య రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి

• ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న

ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న , తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ-అనుబంధం) రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఉట్కూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మికుల వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీఅనుబంధం) మండల మహాసభకు ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్‌లు హాజరై మాట్లాడుతూ గత 40 -45 సంవత్సరాల నుంచి మధ్యాహ్న భోజన కార్మికులుగా అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నా కూడా పాలకులూ, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. డాక్టర్ బీ.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ కార్మిక హక్కులు చట్టాలను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలే కాలరాస్తూ... గౌరవ వేతనం పేరుతో నెలకు ఒక వెయ్యి (1000) రూపాయలను మాత్రమే.. రోజుకి 33రూపాయలు మాత్రమే చెల్లిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. గతంలోని అనేక పోరాటాలు , ఆందోళనలు, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలూ ఆందోళనలూ పోరాటాలు చేసిన ఫలితంగా 2022 వ సంవత్సరంలో మూడు వేలకు గౌరవ వేతనం పెంచుతూ అప్పటి కేసీఆర్ సర్కార్ జీఓని మాత్రమే ఇచ్చి అమలు చేయలేదని ఆరోపించారు . ప్రస్తుత ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి అనేక హామీలతో పాటు కార్మికులకు రూ.10,000 పదివేల గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చిందని , ఈ హామీని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల కు బకాయి బిల్లులను, బకాయి వేతన వేతనాలను విడుదల చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు , ఏకరూప దుస్తులు , యూనిఫాం సౌకర్యాన్ని కల్పించాలని , ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని అమలు చేయాల్సిన ఆవశ్యకత ఉందనీ, ఈఎస్ఐ హెల్త్ కార్డులు ఇవ్వాలని , గ్రాట్యూవిటీ చట్టాన్ని అమలు చేయాలని, 55 ఏళ్ల నిండిన కార్మికులకు రూ. 5000ల పెన్షన్ ఇవ్వాలని , సహజ మరణానికి ఐదు లక్షలు , ప్రమాద మరణానికి పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని



ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

మండల కమిటీ ఎన్నిక..

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉట్కూరు మండల నూతన కమిటీని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ సమక్షంలో ఆదివారం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐటీ యూసీ మండల యూని యన్ కమిటీ అధ్యక్షురాలిగా వసంతమ్మ, ప్రధాన కార్యదర్శిగా సునీత ఉపాధ్యక్షులుగా ప్రతాప్‌రెడ్డి అనంతమ్మ సహాయ కార్యదర్శిగా పద్మమ్మ, చంద్రమ్మ ,కోశాధి కారిగా లక్ష్మి , సలహాదారులుగా సు భాష్ , మహబూబ్‌బీ , పార్వతమ్మ , కుప్పయ్య , పాపమ్మ కిష్టయ్యల తోపాటు 11 మందిని మండల కమిటీ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

కలిసి నడుద్దాం .. సమాజ సేవ చేద్దాం

• వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



పెద్దమందడి : కలిసి నడుద్దాం ..సమాజ సేవ చేద్దాం అని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మంగంపల్లి గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన 1987-88 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే తుడీమేఘారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆస్తులు ఎన్ని ఉన్నా ఆత్మీయు లెంద రున్న స్నేహబంధం ముందు సాటిరావని బాల్య మిత్రుల బంధం కలకాలం బలంగా ఉంటుందని పేర్కొన్నారు. బాల్యంలో ఎలాంటి రాగద్వేషాలు లేకుండా కలిసికట్టుగా ఉండే వాళ్ళమని భవిష్యత్తులో ఎన్ని పరిచయాలు ఏర్పడిన బాల్యమిత్రులు మాత్రం చిరస్థాయిగా గుర్తిండి పోతారని అన్నారు. వనపర్తి ఎమ్మెల్యేగా పోటీచేసిన తనకు అందించిన సహకారం చేసిన సేవఎంతో గొప్పదని, అలాంటి నా బాల్యమిత్రులను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తను అండగాఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మిత్రులందరితో కలిసిభోజనం చేశారు. అనంతరం మిత్రులందరికీ ఒకరికొకరూ పరిచయ కార్యక్రమం చేపట్టి శాలువా, పూలమా లలతో ఎమ్మెల్యేను సత్కరించారు.బతికున్నంత కాలం అందరం కలిసికట్టుగా ఉంటామని, ఎవరికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందరం అండగా నిలబడదామని మిత్రులందరూ నిర్ణయం తీసుకున్నారు.



నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే

ఆత్మకూరు : ఆత్మకూరు,అమరచింత మండలాలలోని వివిధ గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని కత్తిపల్లి గ్రామంలో దోమ శ్రీనివాస్‌రెడ్డి గత కొన్ని రోజులు నుంచి జాండిస్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ గ్రామానికి చేరు కొని ఆయన ఆరోగ్య క్షేమాలపై అడిగి తెలుసుకున్నారు. అలాగే అమరచింత మండలంలోని కొంకన్‌వాని పల్లెలో అనారోగ్యంతో బాధపడుతున్న రాఘవేంద్ర చారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ మండలా ధ్యక్షులు రహమతుల్లా, ఆత్మకూరు మండల ఎస్సీల అధ్యక్షులు శ్రీనివాసులు ,నాయకులు శ్రీకాంత్ ,వంశీ ,మల్లేష్ గౌడ్, ఆయా గ్రామ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు , టీపీసీసీ అధికార ప్రతినిధి కే. నాగరాజుగౌడ్, అమరచింత పట్టణ అధ్యక్షుడు కుమార్, కొంకణ్‌వాని పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కురుమన్న, వెంకటన్న ,శ్రీను, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన మేష శ్రీహరి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో కాంగ్రెస్ నాయకులు బుర్రమని రాములుయాదవ్ , భాను ప్రకాష్ రెడ్డిలు వనపర్తి ఎమ్మెల్యే తుడీ మేఘారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5 వేల నగదు బాధిత కుటుంబ సభ్యులకు అందించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని చిన్న పిల్లల ఆసుపత్రి ఎదుట ఆదివారం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో వెన్నెల కల్చరల్ అకాడమీ కళాకారుల ఆధ్వర్యంలో ఎయిడ్స్, హెచ్ఐవీ నియంత్రణపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్, హెచ్ఐవీ వ్యాధి నాలుగు మార్గాల ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. కలుషిత సూది, సిరంజీల ద్వారా, కలుషితమైన రక్తం మార్పిడి ద్వారా, హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుందని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాల ద్వారా ఎయిడ్స్ వ్యాధి సోకే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పెళ్లికి ముందు బ్రహ్మచర్యం పాటించాలని, పెళ్లి తర్వాత జీవిత భాగాస్వాములిద్దరు ఒకరిపై ఒకరు నమ్మకంగా బతకాలని, అత్యవసర పరిస్థితులలో కండోమ్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ అధికారి సుధాకర్, వెన్నెల కల్చరల్ అకాడమీ కళాకారులు రవిశంకర్, యాదగిరి, నరసింహులు, కడపయ్య, వెంకటేష్, జ్యోతి, ఎం ఆర్ డీ ఎస్ సంస్థ ప్రతినిధులు కృష్ణ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ట్రాఫిక్ పోలీసులు



నారాయణపేటటౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ట్రాఫిక్ పోలీసులు జిల్లాకేంద్రం లోనీ సత్యనారాయణ చౌరస్తాలో ఆదివారం వాహన దారు లకు, పెండింగ్ చాలాన్లపై, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న చలాన్లను 10వ తేదీ వరకు రాయితీ ఉన్నందున వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం కల్పించిన రాయితీని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదని, టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదని సూచించారు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలు, కూలీలను తరలించరాదని, ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్లను ఎక్కించుకోవాలని, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదాని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు తిరుపతి, భగవంతు, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి మృతి



ఉండవల్లి : మండలంలోని కంచుపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న నాగేందర్‌రావు ఆకస్మికంగా గుండెపోటు వచ్చి అక్కడికక్కడే మృతి చెందినట్ల బంధువులు తెలిపారు. ఆదివారం మానవపాడు మండలంలోని పూసలపాడు తన స్వగ్రామంలో ఉండేవాడని, ఉదయం 10 గంటల సమయంలో గుండెనొప్పి వచ్చినట్లు స్థానికులు తెలిపారు. ఆసు పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలి పారు. సాయంత్రం లోపు అంతక్రియలు పూర్తి చేశారు. మండల విద్యాధికారి శివప్రసాద్ హాజరైనట్లు తెలిపారు. నాగేందర్‌రావుకు భార్యతో పాటు పిల్లలు ఉన్నట్లు స్థానికులు పేర్కొన్నారు.

ఘనంగా గంధోత్సవం



నర్వ : మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మహబూబ్ హుస్సేన్ జాతర ఉత్సవాల సందర్భంగా ఆదివార రాయికోడ్‌లో గంధోత్సవాన్నివైభవంగా నిర్వహించారు. సర్పంచ్ డీ. సుశీల శ్రీనివాసులు, ఎల్ శ్రీనివాస్ రెడ్డిల ఇండ్ల నుంచి గంధాన్ని తీసుకు వెళ్లారు. గంధాన్ని బాజాభజంత్రీలు, నృత్యా లతో ఊరే గింపుగా తరలించారు. అనంతరం ఇండ్ల నుంచి తీసుకెళ్లినగంధాన్ని దేవునికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. గంధాన్ని తిలకించేందుకు గ్రామస్తులు, ముస్లిం మైనార్టీ పెద్దలు, యువ కులుపెద్ద ఎత్తున తరలివచ్చారు. గంధం ఫతేహ ఇచ్చిన అనంతరం రాయికొడ్ లో మహబూబ్ హుస్సన్ ఉత్సవాలు ప్రారంభమవుతాయని గంధోత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై కుర్మయ్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



వీపనగండ్ల : మామిడితోటలో విద్యుత్ బల్బుకు కరెంటు కోసం విద్యుత్ తీగల కు వైరు తగిలిస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గోవర్ధనగిరిలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామ స్తులు, తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన కోట్ల మహానందిరెడ్డి మామిడి తోటను వీపనగండ్ల గ్రామానికి చెందిన చెన్న మౌని , శేషమ్మ, బాలయ్య కుమారుడు రవి (21) మామిడి తోటను కౌలుకు తీసుకున్నాడు. కుమారుడు రవి తండ్రి కలిసి మామిడి తోట చెట్లుకు పిచికారి మందు స్ప్రే చేయడం జరిగింది. అనంతరం మామిడి తోటలో షెడ్డుకు కరెంటు సౌకర్యం కోసం కరెంటును తీగను తోటలో ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలకు మామిడి చెట్టు ఎక్కి వైరు తగిలిస్తుండగా విద్యుత్ షాక్ గురై అక్కడికి అక్కడే మృతి చెందడం జరిగింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష , కార్యదర్శులు ఎం. కృష్ణయ్య, మహబూబ్‌పాషా, నాయకులు ఖాజా హు స్సేన్ కోరారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

• తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల్యానాయక్, సర్పంచ్ శాంతమ్మ



పానగల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం. బాల్యా నాయక్, గ్రామ సర్పంచ్ శాంతమ్మ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాన్గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో ఆదివారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శాంతమ్మ , తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్యా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం శనివారం రోజు చివరి రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దరఖాస్తులతో పాటు సంబంధించిన జిరాక్స్ తీసుకురావడానికి మహేష్,గౌతం విద్యార్థులు సర్టిఫికెట్ జిరాక్స్ తీసుకురా వడానికి వెళ్లి రోడ్డు ప్రమాదంలో మహేష్ మృతి చెందగా గౌతంకు గాయాల య్యాయి. గౌతంకు గాయాలు కావడంతో ఆయన పరిస్థితి తీవ్రతరం కావడంతో హైదరాబాద్ నగరంలో గచ్చిబౌలి దగ్గర హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారన్నారు. ప్రభుత్వపరంగా బాధిత కుటుంబానికి రూ.50 లక్ష లు, ఐదు ఎకరాల భూమి, ఇండ్లు , స్కీములు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి జిల్లా కలెక్టర్ , జిల్లా మంత్రులు సందర్శించి ఆదుకోవాలని ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు. అనంతరం మహేష్ కుటుంబసభ్యులకు సర్పంచ్ శాంతమ్మ రూ.10000ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు రాజు నాయక్ బాబు నాయక్, మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మదనాపురం : మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ యువకులు పల్లెపాగ లక్ష్మణ్ నాయనమ్మ గత కొన్ని రోజుల క్రితం అనా రోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కాటం ప్రదీప్ కుమార్‌గౌడ్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంబడి నాయకులు కొత్త శ్రీను, క్రాంతి కుమార్, పార్టీ సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ రమేష్ బాబు, యువజన నాయకులు మహేందర్, అనిల్,ప్రభాకర్,శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
నాగర్ కర్నూల్
సోమవారం జనవరి 07, 2024 www.navatelangana.com

మంత్రిని సన్మానించిన దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-తిమ్మాజిపేట

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మండల కాంగ్రెస్ నాయకులు మొసలి దామోదర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆదివారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి బొక్కే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు.

జిల్లా డైరెక్టర్ ఎంపికపై హర్షం



నవతెలంగాణ-తెలకపల్లి

జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన జిల్లా డైరెక్టర్‌గా మండల కేంద్రానికి చెందిన బొమ్మసాని సత్యనారాయణ ఎంపికపై మండల మత్స్య సహకార సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేసి ఆదివారం జిల్లా డైరెక్టర్ సత్యనారాయణను మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బి.నరసింహ, గ్రామ డైరెక్టర్లు రవి, శివ, కిష్టమ్మ, సభ్యులు రమేష్, సాయిరాం, ఈశ్వర్, సత్యనారాయణ, భాస్కర్, శివ, లక్ష్మణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా తైక్వాండో అధ్యక్షునిగా తెప్ప శ్రీను



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షునిగా తెప్ప శ్రీను ఆదివారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా తైక్వాండో అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా తైక్వాండోను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తానని విద్యార్థులకు జిల్లా, రాష్ట్రస్థాయిలో టోర్నమెంట్‌లో ఆడడానికి సరైన శిక్షణ అందించి జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో జర్నల్ సెక్రెటరీ మాస్టర్ రవికుమార్, ట్రెజరర్ మాస్టర్ స్వాతి, మాస్టర్ రామకృష్ణ, మాస్టర్ భాను, మాస్టర్ వెంకటస్వామి, మాస్టర్ శ్రీనివాస్, మాస్టర్ చందు పాల్గొని నూతన అధ్యక్షుని సన్మానించారు.

ముస్లిం మైనార్టీ సన్మాన సభ



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జేఎస్ఆర్ గార్డెన్లో ముస్లిం మైనార్టీ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి ముస్లిం మైనార్టీల నాయకులు గౌరవ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను సన్మానించారు. ముస్లిం మైనార్టీ సమస్యలను ప్రభుత్వ పరంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దిశగా చర్యలు చేపడతానని మరోసారి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రేపు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

రేపు కల్వకుర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించనున్నారు. గతంలో క్యాంపు కార్యాలయంలో జైపాల్ యాదవ్ ఉన్నప్పటికీ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో మరమ్మత్తులు చేపట్టారు. రేపు ఉదయం 10గంటలకు క్యాంపు కార్యాలయం ప్రారంభించేందుకు నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి పరిశీలించారు. క్యాంపు కార్యాలయం ద్వారా నియోజకవర్గ ప్రజలకు సేవలు అందుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. క్యాంపు కార్యాలయ ప్రారంభానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-కల్వకుర్తి

మాడుగుల మండలం ఆవురుపల్లి గ్రామంలో ఉన్న సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసనకు దిగారు. గౌడ సంఘం నాయకులు విజయ్ గౌడ్, రవిగౌడ్, రుక్కుల్ గౌడు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొని నినాదాలు చేశారు. గౌడ జాతి ఉద్ధరణ కోసం ఎంతో కృషి చేసిన సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. దుండగులను పోలీసులు వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్, దామోదర్ గౌడు, ఆనంద్ గౌడ్, పాండు గౌడు, నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

సిటీ స్కాన్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణంలో మహిత ఆస్పత్రి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ సెంటర్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఆస్పత్రి నిర్వాహకులు కృషి చేయాలని కోరారు. ప్రతి చిన్న వ్యాధికి హైదరాబాద్ తరలించకుండా సాధ్యమైనంత వరకు స్థానికంగా వైద్యం అందించేందుకు కృషి చేయాలన్నారు. సిటీ స్కాన్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివరాం, డాక్టర్ యశోద, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, జెడ్పి వైస్ ఛైర్మన్ బాలాజీ సింగ్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సైదులు యాదవ్, శేఖర్ పాల్గొన్నారు.

ఎస్సై వస్త్రం నాయక్, కానిస్టేబుల్ ఆంజనేయులు సస్పెండ్



నవతెలంగాణ-తెలకపల్లి

మండల ఎస్సై వస్త్రం నాయక్, కానిస్టేబుల్ ఆంజనేయులు సస్పెండ్ అయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.

దీనికి సంబంధించి ఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

మండల పరిధిలో కొంత మంది యువకులు పేకాట ఆడిన సందర్భంగా జరిగిన సందర్భంలో ఎస్సై వస్త్రం నాయక్ వారిపై చర్యలు తీసుకోవడం సంఘటన పై ఎస్ఐ వస్త్రం రామ్ నాయక్ పేకాట ఆడిన వాళ్ళ దగ్గర నుండి డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటనపై విచారణ చేసిన ఉన్నతాధికారులు, నిజ నిర్ధారణ చేసి ఎస్ఐ వస్త్రం నాయక్, కానిస్టేబుల్ ఆంజనేయులును జిల్లా ఎస్పీ సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

షోకేస్‌లో బొమ్మలు రోడ్డుమీద..



- ఇది కథ బిజినెస్ టెక్నిక్ అంటే..
- ఓపెనింగ్ హీరోయిన్లు అవసరమా..
- సరుకు బాగుంటే ఒక ఐడియా చాలు..



నవతెలంగాణ- కందనూలు

బుర్ర ఉన్నవాడు చెట్టు త్వరలో కూడా వ్యాపారం చేయగలరని పెద్దలంటుంటారు కాలం మారింది. కాలంతో పాటు అభిరుచులు మారాయి. ఇదొక రోడ్డు పక్కన వ్యాపారం చేసే తాత్కాలిక స్టాల్సు చూడండి సాధారణంగా గతంలో పెద్ద పెద్ద షోరూంలలో ఉండే షోకేస్‌లో బొమ్మలు ఇప్పుడు రోడ్డు పక్కన ప్లాట్ఫారం మీదకు వచ్చేశాయి. బ్రాండ్ షోరూమ్‌లలో మాత్రమే ఉండే అన్ని టీషర్ట్స్, స్పోర్ట్స్, పాయింట్స్, స్వెటర్లు ఏసి షోరూం నుంచి రోడ్డు పక్కన ప్లాట్ఫారం మీదకు వచ్చేసాయి. ఇది బిజినెస్‌లో ట్రెండ్ అంటే బిజినెస్ చేయడానికి డిగ్రీలు కాదు కావాల్సిన అనుగుణంగా మారే బుర్ర కావాలి అని దానికి రోడ్డు పక్కన వెలిసిన ఈ స్టాల్ ఒక ఉదాహరణ.

సరుకు బాగుంటే ఒక ఐడియా చాలు..

డబ్బు దర్పాలు లేకపోయినా బిజినెస్ సూపర్ హిట్ లక్షలు కోట్లు ఖర్చుపెట్టి బిల్డింగులు లైటింగ్లు సినిమా సెట్టింగ్లు హీరోయిన్ల ఓపెనింగ్‌లో ఏమి అక్కర్లేదు సింపుల్గా నాలుగు కర్రలు నాలుగు పక్కల వేసేసి పైన తాడ్పాలెం కప్పేసి ఇదిగో ఇలా కలర్ఫుల్ టెంట్ తయారుచేసి రెడీమేడ్ దుస్తులు అమ్మేస్తున్నాడు. దుస్తులు కూడా షోరూంలో పోటీగా అన్నట్లు బాగున్నాయి. పది నిమిషాల్లో రోడ్డు పక్కనే కానీ ఖర్చు లేకుండా ఇలా బిజినెస్ చేయడం కూడా ఒక కళే. ఇలా టెంట్లో నాలుగు రోజులకు ఒకసారి తాత్కాలిక షోరూం తయారు చేసుకొని అమ్మకాలు చేసుకొని పోతుంటారు.



తాత్కాలిక టెంట్లతో చిరు వ్యాపారం..
షేక్ జహీర్, వ్యాపారి

తాత్కాలిక టెంట్ల ద్వారా రోడ్డుపక్కల వ్యాపారం నిర్వహిస్తుంటాము లక్షల కోట్లు అవసరం లేదు చిరు వ్యాపారాల కింద రెండు లక్షలు ఉంటే టీ షర్టు నైట్ పాయింట్లు బ్రాండెడ్ కంపెనీ మధ్యతరగతి వారికి సరసమైన ధరలకు అందించడమే మా లక్ష్యం పెద్ద షోరూంలలో జీఎస్టి షోరూం ఖర్చులు ఉంటాయి అవి మినహాయించి 40 రూపాయల నుండి 200 వరకు తక్కువ ధరలో లబ్దదారానికి అమ్మకాలు చేస్తాము.



సీజన్ బట్టి వ్యాపారం..
స్వరూప, వ్యాపారి

సీజన్ ను బట్టి స్వెటర్లు రైన్ కోట్లు ఆడవారికి సంబంధించిన వస్తువులు ఎక్కువగా అమ్ముతుంటాము షోరూం లో దొరికే అన్ని రకాల దుస్తులు బెంగళూరు హైదరాబాదు సిటీల నుండి హోల్సేల్ ధరలకు విక్రయించి ఫుట్ పాత్ వ్యాపారం తో సజీవనం సాగిస్తున్నాం.

11 నుండి జిల్లాస్థాయి షటిల్ టోర్నీ

- గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే పోటీలు
- అచ్చంపేట పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు దమ్మోజు సతీష్ కుమార్



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

తెలంగాణ అమరవీరుల స్మారకార్థం, గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో పబ్లిక్ క్లబ్, అచ్చంపేట ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో పబ్లిక్ క్లబ్ ఆవరణలోని ఇండోర్ స్టేడియంలోని సింథటిక్ వుడెన్ కోర్టులో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నామని పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు దమ్మోజు సతీష్ కుమార్ ఆదివారం తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో పబ్లిక్ క్లబ్ అచ్చంపేట ఆధ్వర్యంలో అచ్చంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గార్లపాటి శ్రీనివాసులు, గార్లపాటి సుదర్శన్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆర్థిక సహకారంతో ఉమ్మడి జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలను జనవరి 11 నుంచి 14 వరకు నిర్వహించబడునని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు జనవరి 9 సాయంత్రం 5గంటలలోపు రూ.600 ఎంట్రీ పేజీ చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోగలరని తెలిపారు. జనవరి 10న 5.30గంటలకు క్లబ్బు ఆవరణలో డ్రా తీయబడునని, పోటీలు పబ్లిక్ క్లబ్ ఆవరణలోని ఇండోర్ స్టేడియంలోని సింథటిక్ వుడెన్ కోర్టుపై , డబుల్స్ నాకౌట్ పద్ధతిన నిర్వహించబడునని తెలిపారు. ప్రతి ప్లేయర్ నాన్ మార్కింగ్ షు మాత్రమే ధరించి ఆడవలసి ఉంటుందని, మావిస్ 350 షటిల్ కాక్స్‌తో నిర్వహించబడునని తెలిపారు. క్రీడాకారులు తమ జట్టులోని ఇద్దరు పేర్లను, ఫోన్ నెంబర్లను ఇచ్చి నమోదు చేసుకోవాలని, క్రీడాకారులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాస్తవ్యులై ఉండవలెనని తెలిపారు. టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.30వేల నగదు, జ్ఞాపిక, ద్వితీయ బహుమతిగా రూ.20వేల నగదు, జ్ఞాపిక, తృతీయ బహుమతిగా రూ.10వేల నగదు, జ్ఞాపిక, నాలుగవ బహుమతిగా రూ.5వేలు, జ్ఞాపిక ఇవ్వబడునని తెలిపారు. నమోదు చేసుకోవాల్సిన క్రీడాకారులు జి.వసంత్ కుమార్ యాదవ్ 9908715147, జే.కరుణాకర్ 9059779128, లక్ష్మణ్ 8317645336 లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా క్లబ్బు సభ్యులు, కార్యవర్గ సభ్యులతో కలిసి బ్రోచర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రధాన కార్యదర్శి జై శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

12న సీపీఐ ఆధ్వర్యంలో అభినందన సభ



నవతెలంగాణ- కందనూలు

జనవరి 12వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు నాగర్‌కర్నూల్ జిల్లా మంత్రి, ముగ్గురు శాసనసభ్యులకు అభినందన సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.బాల నరసింహ ప్రకటించారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ఎం.బాల నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శిలు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో రాజరిక పోకడతో నిరంకుశ అహంకారంతో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న కేసీఆర్‌ని గద్దె దించడానికి రాష్ట్రంలో సీపీఐ కాంగ్రెస్‌లో ఎన్నికల అవగాహన కుదుర్చుకొని కేసీఆర్‌ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేశామన్నారు. నాగర్‌కర్నూలు జిల్లాలో విజయం సాధించిన శాసనసభ్యులు జిల్లా సమగ్ర అభివృద్ధి కృషి చేయాలని కోరుతూ ఎంకేఎల్ఐ పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆయన కోరారు. విజయం సాధించిన వారిని అభినందించుట కొరకు ఈనెల 12వ తేదీన ఉదయం 11గంటలకు సాయి గార్డెన్‌లో అభినందన సభను నిర్వహిస్తున్నానని ఈ సభలో కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఎక్సైజ్ ప్రొహిబిషన్ మంత్రిజూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచికుళ్ల దామోదర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వెంకటయ్య, టి.నరసింహ, ఈర్ల చంద్రమౌళి, ఆర్.ఇంద్రమ్మ, ఫయాజ్, మండల కార్యదర్శులు కృష్ణాజి, వెంకటయ్య, కుతుబ్దిన్, తుమ్మల శివుడు, టి.కిరణ్, వి.రవీందర్, కాజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వం పాఠశాలలో 1998-98 సంవత్సరములో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 26ఏండ్ల తర్వాత ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా చదువు చెప్పిన ఉపాధ్యాయులను పిలిపించి ఘనంగా సన్మానం నిర్వహించి 26ఏండ్ల క్రిందట చదివిన అందరూ కలుసుకొని ఎన్నో మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదివిన తరువాత ఏ పనైనా చేయవచ్చు కానీ చదువు లేకుండా ఎవరు కూడా ముందుకు వెళ్లలేదని గుర్తు చేశారు.

బాల్యంలో చదివిన చదువు లు ఎంతో తీపి జ్ఞాపకాలకు గుర్తు అని విద్యార్థులు నిరూపించారు. అదేవిధంగా జీవితంలో ఎంత ఎదిగి నా స్నేహ భావంతో ఉన్నంత మరొక దాంట్లో లేదని అన్నారు. ఉపాధ్యాయులు మనోహర్, సర్దార్ శ్రీని వాసులు, చెన్నకేశవులు, విజయ్ కుమార్ చంద్రారెడ్డి శంకర్ అనే ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానాన్ని నిర్వహించి పాదాలకు నమస్కరించారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు ఎన్ని పెట్టుకున్న తక్కువని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్ ఆనందు నర్సిరెడ్డి కృష్ణ హరినాథ్ రాజు కృష్ణ జానీ సురేష్ రజియా పద్మ యాదమ్మ జగపతి భాస్కర్ పూర్వ విద్యార్థులు ఉన్నారు.

రాజశేఖర్ రావుకు గోల్డ్ మెడల్



నవతెలంగాణ-కందనూలు

4వ భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్ గుజరాత్ రాష్ట్రంలో జునాగర్‌లోని డాక్టర్ హరిభాయ్ గోధాని క్యాంపస్‌లో 6, 7తేదీలలో జరిగింది. ఈ కార్యక్రమానికి నాసా శాస్త్రవేత్త రుతు పారేఖ్, ఇస్రో శాస్త్రవేత్తలు ముఖ్య అతిథిగా వచ్చారు. ఇది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శాస్త్రీయ దృక్పథం, అవగాహన కల్పించడం కోసం దేశంలో 20రాష్ట్రాలలో చురుకుగా పనిచేస్తూ దేశ వ్యాప్తంగా అనేక సైన్స్ కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్‌ను నిర్వహిస్తారు. నేషనల్ టీచర్ సైంటిస్ట్ కౌన్సిల్, రామన్ సైన్స్ టెక్నాలజీ ఫౌండేషన్, శ్రీ సర్దార్ పటేల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, ఇండియన్ ప్లానెటరీ సొసైటీ (ముంబయి), బాబా నేషనల్ రీసెర్చ్ ఆకాడమి నేషనల్ చిల్డ్రన్ మాథ్స్ అకాడమీ (ఇండియా), డాక్టర్ అబ్దుల్ కలామ్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ యంగ్ సైంటిస్ట్ ఇండియా మొదలగు సంస్థలు కలిసి దేశ వ్యాప్తంగా విద్యార్థుల మధ్య సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. దీనిలో ఒక కార్యక్రమంగా ఉపాధ్యాయుల మధ్య వినూత్న బోధనోపకరణ పరికరాల పోటీ కూడా (ఇన్నోవేటివ్ టీచింగ్ మెటీరియల్) నిర్వహిస్తారు. దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాల ఉపాధ్యాయుల పాల్గొనగా దక్షిణ భారతదేశం నుండి కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిషా రాష్ట్ర ఉపాధ్యాయులు, తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పీహెచ్ఎస్ వెన్నచెర్ల పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు టీ.రాజశేఖర్ రావు కూడా పాల్గొన్నారు. ఈ పోటీలో మానవ మెదడు నిర్మాణాన్ని సులభంగా అర్థం చేసుకునే విధంలో భాగంగా బైక్ హెల్మెట్‌ను ఉపయోగించి తయారు చేసిన భోధనోపకరణకు గానూ అత్యున్నతమైన గోల్డ్ మెడల్‌ను రామన్ సైన్స్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సీ.వీ.జోషి, ఇస్రో శాస్త్రవేత్త దిలీప్ భట్, ఆల్ ఇండియా మాథ్స్ గురుగా పిలువబడే బీఎస్.రావు, జునగర్ మేయర్ గీత బెన్ చేతుల మీదుగా రాజశేఖర్ రావు అందుకొన్నారు. అంతే కాకుండా అప్లికేషన్ అవార్డు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా విద్యశాఖాధికారి గోవింద రాజులు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి చరవాణి ద్వారా ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా సగర సేవా సమితి ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-కందనూలు

అక్షరం, అవకాశం, ఆర్థికం మరియు అధికారం లక్ష్యాలుగా సగర కులస్థులు ఎదగాలనే సంకల్పంతో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో సగర సేవా సమితి ఆవిర్భావం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గద్వాల డిప్యూటీ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మేస్త్రి గా పనిచేస్తూ, చాలా కష్టపడి చదువుకొని ఈ స్థాయికి చేరుకున్నానని, చదువు మాత్రమే మన భవిష్యత్తుకు మూలమని, ప్రతిభ గల పేద సగర విద్యార్థులకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ సేవా సమితిని ప్రారంభించడం మంచి పరిణామమని అన్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడుగా న్యాయవాది యం.శేఖరయ్య, ప్రధాన కార్యదర్శిగా కామర్స్ లెక్చరర్ బాలరాజు, కోశాధికారిగా ఉపాధ్యాయుడు సోమశిల సురేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో అతిథులుగా గద్వాల డిప్యూటీ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, ఇబ్రహీం పట్నం మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసులు, నల్గొండ సి.ఐ చీర్ల శ్రీనివాసులు, సగర సంఘం ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షుడు డి.ప్రేమ్ కుమార్, ఉమ్మడి జిల్లా బి.సి.సమాజ్ అధ్యక్షుడు యం.శ్రీనివాసులు, శేఖరయ్య, బాలరాజు, సోమశిల సురేష్, వేముల రామ్మూర్తి, పోతుల రాజశేఖర్, లక్ష్మయ్య ఫిజిక్స్ అరుణ్ కుమార్, గిరిబాబు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభం

బల్మూరు : మండల పరిధిలోని కొండనాగుల గ్రామ క్రికెట్ లవర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ పోటీలను ఆదివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులతో మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు యువకులలో పట్టుదల ఐక్యత వంటి గుణాలు అలవాడతాయన్నారు. గెలుపు ఓటమిలలో యువత నిరాశ చెందవద్దని పట్టుదలతో తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులతోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఆహ్వానం



తిమ్మాజిపేట : అప్పాజీపల్లి గ్రామ శివారులో నరసన్నగుట్టపై నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావాలని దేవాలయ కమిటీ సభ్యులు ఆదివారం హైదరాబాదులోని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్లా దామోదర్ రెడ్డి స్వగృహంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామ శివారులో వున్నా నరసన్నగుట్టపై స్వయంభూవుగా వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 13 నుంచి మూడు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యే దంపతులకు పత్రికను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిలుక భాస్కర్ రెడ్డి రామచంద్రారెడ్డి ఎల్లారెడ్డి సురేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి అశోక్ రెడ్డి మైపాల్ రెడ్డి తదితరులు వున్నారు.

ఆర్వో ప్లాంట్లకు మరమ్మతులు



నవ తెలంగాణ-కందనూలు

క్లాస్మేట్ క్లబ్ నాగర్‌కర్నూల్ వారి ఆధ్వర్యంలో 1967 బ్యాచ్ ఎస్ఎస్సి విద్యార్థులు గవర్నమెంట్ హైస్కూల్‌లో వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ. డా.ఇంద్రా రెడ్డి తల్బునూర్ రూ.15వేల విరాళంతో మరమ్మతు లు చేపట్టారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో త్రాగునీటి కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు సహకరించిన క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్దిక్. మరియు ఉపాధ్యాయ బృందము తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోల శ్రీనివాసులు క్లాస్ మేట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షుడు చిగుళ్ళ పల్లి రమణ కుమార్ క్లబ్ డివిజన్ అధ్యక్షుడు కిరణ్‌జి క్లబ్ డివిజన్ కోశాది కారి క్లబ్ ప్రతినిధులు పోలిశెట్టి శివ వెంకట్ రెడ్డి ఆనంద్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఆశ్రమ చిన్నారులకు దుప్పట్ల పంపిణి



కందనూలు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ ఆశ్రమ చిన్నారులకు దుప్పట్లను పంపిణి చేయడం జరిగింది జిల్లా సెక్రటరీ సి. రమేష్ రెడ్డి మాట్లాడుతూ జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ ఆశ్రమ పరిధిలోని బాల బాలికల ఆశ్రమ చిన్నారులకు రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందనీ, చిన్నారుల చదువుకు అవసరమైన పుస్తకాలు , నోటు బుక్స్ లాంటివి ఏవిధమైన సహాయం అవసరమైన రెడ్ క్రాస్ ఎప్పుడు ముందు ఉంటుందని ఈ సంద్భంగా ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు. చిన్నారులు మరింత బాధ్యతతో ఇష్టపడి చదివాలని, మీరు కూడా మరింత మందికి సేవ చేసే ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యుడు కృష్ణ రావు వాళ్ళ నాన్న స్వర్గీయ జగపతి రావు జ్ఞాపకార్థం బాలికల ఆశ్రమం లో ఇన్వర్టర్ ను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆశ్రమ నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రాధాకృష్ణ, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి కుమర్, రెడ్ క్రాస్ సభ్యులు రాజవర్ధన్ రెడ్డి, కృష్ణ రావు, శేకర్, ఆశ్రమ నిర్వాహకులు ఆకారపు విశ్వనాథం, ఇందుమతి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కోడేరు

జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలిస్తే మద్దిమడుగు అంజనేయ స్వామిని దర్శించుకుంటామని కోడేరు మండల నాయకులు మాజీ ఎంపిటిసి కృష్ణయ్య గౌడ్, పోడెండ్ల సురేష్, పుట్టపాగ భరత్ మొక్కుకున్నట్లు వారు తెలిపారు. కొల్లాపూర్ ఎమ్మెల్యేగా జూపల్లి కృష్ణారావు గెలిచి మంత్రిగా బాధ్యత స్వీకరించడంతో శనివారం మద్దిమడుగు అంజనేయ స్వామి దర్శించుకున్నట్లు వారు తెలిపారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం



వెల్దండ : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆదివారం వెల్దండ మండల నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డితో మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ పథకాల అమలులో నిరుపేద ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలను గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ , రెడ్డి మట్ట వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీపీ రాజశేఖర్ ఈదన్న గౌడ్, బుచ్చయ్య గౌడ్, సత్యనారాయణ, భీమయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులన్నీ ఆన్‌లైన్‌లో ఎక్కించాలి



నవతెలంగాణ- బాలానగర్


డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు జరిగిన ప్రజా పాలన లో వచ్చిన దరఖాస్తులన్నీ కంప్యూటర్లో ఆన్లైన్ చేయాలని మహబూబ్నగర్ అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు అన్నారు .ఆదివారం ఉదయం మండల రెవెన్యూ కార్యాలయా లయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమాన్ని పరిశీలించుటకు మహబూబ్నగర్ అడిష నల్ కలెక్టర్ మోహన్ రావు . ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బాబురావు, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కృష్ణారావు, నయాబ్ తహసిల్దార్ లిఖితారెడ్డి, గిర్దావర్లు వెంకట్ రెడ్డి .రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్రావు, శాంకరీ మరియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఏళ్లనుంచి ఎదురుచూపులే..!

- నిలిచిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ

ఆత్మకూర్ : రాష్ట్రంలోని వివిధ జిల్లా, మండల ,పరిధిలోని గ్రామాలలోని ప్రజల రేషన్ కార్డుల జారీ ప్రక్రియ 2014 నుంచి దాదాపు తొమ్మిది సంవత్సరాల నుంచి రేషన్ కార్డుల జారీ, మార్పులు తీర్పుల నిలుపుదలగా ఉన్నది.గత రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 19, 2014న సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినది. దీనిలో రాష్ట్రంలో చిన్న కుటుంబాలు 2, 37,167 కుటుంబాలు ఉన్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి .అయితే రేషన్ కార్డుల సంఖ్య ఎక్కువగా ఉందని, కుటుంబాల కంటే రేషన్ కార్డుల సంఖ్య ఎక్కువ ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలుపుదల చేసింది. అప్పటి నుండి ఇప్పటివరకు ప్రజలు మీ సేవలో, మండల తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటినుండి 9 ఏండ్ల నుండి ఎదురుచూపులే మిగిలాయి. దీనికి సంబంధించి కొన్ని లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి.. ప్రస్తుతం రాష్ట్ర మొత్తం 95 లక్షల కార్డు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి , దారిద్రరేఖకు దిగువన ఉన్నవారికి అనగా మొత్తం జనాభాలో 60 శాతం మంది ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలి, కానీ దాదాపు 90 శాతం మందికి రేషన్ కార్డులు జారీ అయినట్లు తెలుస్తుంది.సమగ్ర కుటుంబ సర్వే లోని కుటుంబాల సంఖ్య కన్నా రేషన్ కార్ల సంఖ్య ఎక్కువ ఉన్నట్లు గుర్తించి కొత్త కార్ల జారీ మార్పులు చేర్పుల ప్రక్రియ నిలుపుదల చేసింది. దీనితో గత ప్రభుత్వం రద్దు కావడంతో నూతన ప్రభుత్వం ఏర్పడినది ,ఇటీవల ప్రస్తుతం కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన 6 గ్యారంటీ పథకాలకు ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పలేదు .ఎందుకనగా గతంలో చేసుకున్న కార్డు రాలేదు, తిరిగి కొంతమంది వేరు చేయడం కొరకు రద్దు చేశారు, కానీ కొత్తగా నమోదు ప్రక్రియ చేయకపోవడంతో చాలామంది ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి కూడా వీలు లేకుండా పోయింది. కావున ప్రస్తుత ప్రభుత్వం దీనిపై శ్రద్ధ తీసుకొని పెండింగ్లో ఉన్న దరఖాస్తులను రద్దు చేస్తారా? లేదా పునరుద్ధరిస్తారా ?లేదా కొత్తగా దరఖాస్తు చేసుకుంటారురా ?అనే విషయాలు తెలియపరచాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా రేషన్ కార్డుల ప్రక్రియ అనేది ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఒక దేశం, ఒక రేషన్ అనే నినాదం తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వంతో అనుసంధానంగా రాష్ట్ర ప్రభుత్వాల కార్డుల అనుసంధానం చేయడంతో ప్రజలు ఎక్కడైనా సరే రేషన్ తీసుకునే అవకాశం కల్పించింది. కానీ ప్రస్తుతం రేషన్ కార్డుల





జారీ,మార్పులు చేర్పులకు కూడా కేంద్ర ప్రభు త్వంతో అనుసంధానంతో చేయవలసిన పరిస్థితులు ఏర్ప డినవి. కేంద్రం, రాష్ట్రం అనుసంధానంతో రేషన్ కార్డుల ప్రక్రియ చేయవలసి ఉంది రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల మధ్య పీఠముడి పడినట్లు అయింది. ప్రజల సంఖ్య బట్టి చూస్తే అధికంగా రేషన్ కార్డు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ అన్ని రేషన్ కార్డులలో లబ్ధిదారులు చేసుకోవాలని తెలియజేస్తుంది దీనితో రేషన్ తీసుకునేవారు ఈ కేవైసీ చేసుకున్నారు వారికి రేషన్ వచ్చే అవకాశం ఉంది. మిగతావారు చనిపోం ఇనట్లుగా లేదా గుర్తించి రద్దు చేసే అవకాశం ఉంది. కనీసం ఇప్పుడైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఇట్టి సమస్యపై దృష్టి కేంద్రీకరించి రేషన్ కార్డుల జారీ, మార్పులు చేర్పుల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వనగంటి ఈశ్వర్ ఆశయాలను సాధించాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వనగంటి ఈశ్వర్ జ్ఞాపకార్థం క్యాలెండర్ ఆవిష్కరణ

వనపర్తి : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు 18 ఏళ్ల పాటు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా పనిచేసిన వనగంటి ఈశ్వర్ ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డీ. జబ్బార్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో వనగంటి ఈశ్వర్ జ్ఞాపకార్థం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.డీ. జబ్బార్ మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శిగా వనగంటి ఈశ్వర్ దాదాపు 18 ఏళ్ల పాటు పని చేశారని, ఈశ్వర్ పేరున 2024 క్యాలెండర్ విడుదల చేశామని అన్నారు. ఈశ్వర్ నాయకత్వంలో ఉమ్మడి జిల్లాలో భూ పోరాటాలు, అంబలి కేంద్రాలు, సాగునీటి ప్రాజెక్టులపై, వ్యవసాయ కూలీల కూలీ రేట్లు పెంచాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కరువు వ్యతిరేక పోరాటాలు నిర్వహించారని, ఆయన సేవలను నాయకులు కొనియాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం నేడు ప్రజాస్వామిక విధానాలు చేపడుతూ ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని ఖూనీ చేస్తూ.. రాముడు పేరుతో రాజకీయాలు చేస్తుందని, దేవుడుని రాజకీయాల్లోకి తెచ్చి ప్రజల్లో అనైక్యతను పెంచే మతోన్మాద చర్యలను ఖండించారు. మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం మరింత వేగంగా మతోన్మాద చర్యలకు పాల్పడుతుందని పేర్కొన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, రైతు రుణమాఫీ అమలు, సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇచ్చి రాబోయే రాష్ట్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, సీపీఐ(ఎం)పార్టీ నాయకులు మదన్, గట్టయ్య, పరమేశ్వర చారి, ఎస్.రాములు, సాయి లీల, రమేష్, విజయ్ కుమార్, భాస్కర్, బాలరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- ఐద్వా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం



అలంపూర్ : ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఐద్వా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నర్మద కోరారు.అలంపూర్ మండల కేంద్రంలో ఆదివారం ఐద్వా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నర్మద మాట్లాడుతూ తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించినందుకు మహిళ సంఘంగా అభినందిస్తున్నామని, గ్రామా లకు బస్సు సౌకర్యం లేనందువల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలంపూర్ మండల కేంద్రంలో బస్సు సౌకర్యం లేని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, వరద బాధితులైన ప్రజలకు కేటాయించిన ఇండ్ల స్థలాలను పంపిణీ చేసి ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలని ఐద్వా గా డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సులు హైవే రోడ్లపై మాత్రమే ఆపుతున్న పరిస్థితి గ్రామాల నుండి మహిళలు, విద్యార్థులు పాఠశాలలకి, కళాశాలలకి వెళ్లేదానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదనపు బస్సులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐద్వా ఉప అధ్యక్షురాలు ఎమేలమ్మ మాట్లాడుతూ డ్వాక్రా పొదుపు గ్రూపులో సభ్యులు నుండి గతంలో అభయ హస్తం డబ్బులు కట్టించుకున్నారు. వారికి డబ్బులు తిరిగి చెల్లిం చాలని డిమాండ్ చేశారు. మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, అభయహస్తం ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి కుటుంబానికి 5 గ్యారెంటీలను అమలు చేయాలని, గత తొమ్మిది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేని వారికి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సభ్యులు నుర్జాహన్, ఫాతిమాబీ, గౌసియాబీ, పి.షబానా బేగం, తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



వెల్దండ : వెల్దండ మండలంలోని మర్రిగుంత తండా గ్రామ పంచాయతీ గాజు లోని బాయి తండా కు చెందిన వడ్త్యావత్ బుడ్డి అనారోగ్యం తో శనివారం మృతి చెందింది. సర్పంచ్ శ్రీను నాయక్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు రూ . 2 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

చాయ్ పై చర్చ...

నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి హైదరాబాదు నుండి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి వెళుతున్న ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి తిమ్మాజీపేట మండల కేంద్రంలో ఆదివారం కాసేపు ఆగి నాయకులు కార్యకర్తలతో కలిసి ఓ హెూటల్లో టీ తాగుతూ...మండలానికి సంబంధించిన పలువుశాలపై చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ ఎమ్మెల్యే గా గెలిపించిన మిమ్మల్ని మరిచిపోవడం జరగదని పదవిలేని సమయంలో ఒకలాగా పదవి రావడంతో మరోలా ఉండడం కుదరదన్నారు. ప్రజా సమస్యలు తీర్చుతూ ప్రజల మధ్య ఉండే మచ్చలేని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తనయుడిగా పేరు తెచ్చుకోవడమే తన లక్ష్యమని తన మనసులోని మాటను ఎమ్మెల్యే వెల్లడించారు. అయన వెంట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజ్ మండల ప్రధాన కార్యదర్శి చెవ్వ మాధవులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉస్మాన్ రావుఫ్ లక్ష్మీనారాయణ దేవ స్వామి లక్ష్మయ్య శ్రీశైలం సహదేవ్ మండల యువత అధ్యక్షులు వరుణ్ కుమార్ మల్లేష్, ఆనందచారి తదితరులు ఉన్నారు.



సమాజ శ్రేయస్సుకు పనిచేయాలి

- రెడ్డిసేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..



వెల్దండ : ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కొరకు పనిచేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండల కేంద్ర పరిధిలోని తోడైటి చిన్నారెడ్డి గార్డెన్ లో రెడ్డి సేవాసమితి నియోజకవర్గ అధ్యక్షులు తలసాని శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రెడ్డి సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద రెడ్డిలకు ప్రధానంగా చదువులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. పేద విద్యార్థుల చదువుల కోసం భవిష్య నిధి ఎర్పాటు చేయాలని కమిటీకి సూచించారు. డబ్బు ఉన్న రెడ్డి సామాజిక వర్గం వారు ఇతర కులాల విద్యార్థుల ను అవసరమైతే దత్తత తీసుకొని చదివించాలి ఎమ్మెల్యే సూచించారు. సమాజంలోని పిల్లను ,మన పిల్లలు మంచి అలవాట్లకు బానిసలు అయ్యేవిధగా ప్రతి తల్లిదండ్రులు ప్రయత్నాలు చేయాలన్నారు. కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తాంనన్నారు. మన ప్రాంతం వ్యక్తి రేవంత్ రెడ్డి సిఎం కావడం మన ప్రాంత ప్రజల అదృష్టం అని కల్వకుర్తి ప్రాంతం మరో గజ్వేల్ కావడం ఖాయమన్నారు. కల్వకుర్తిలోని 16 గ్రామాలకు సాగు నీరు వస్తేనే రైతులకు ఇంత లబ్ది చేకూరింది . నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతే రైతులు ఇంత ధనవం తులవుతారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వెల్దండ మండలంలోని చెరుకూరు గ్రామం వద్ద రైతుకు చెల్లించాల్సిన రూ . 5 లక్షల 3 వేల కోసం కలువ పనులు నిలిచిపోయి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందకుండా పోయిందన్నారు. ప్రాజెక్టు కోసం వందల కోట్లు ఖర్చు చేసిన ఓ రైతుకు చెల్లించాల్సిన పరిహారం చెల్లించకపోవడంతో ఇంత దుస్థితి ఏర్పడిందన్నారు. త్వరలో సమస్యను పరిష్కరించి చివరి ఆయకట్టు వరకు తప్పనిసరిగా నిరంతస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం రెడ్డి సేవాసమితి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ భూపతి రెడ్డి, రెడ్డి సేవ సమితి ప్రధాన కార్యదర్శి అరవింద్ రెడ్డి, ఉప అధ్యక్షులు బొజ్జ విష్ణు వర్ధన్ రెడ్డి , నాయకులు కృష్ణా రెడ్డి , మహిళ కమిటీ అధ్యక్షురాలు భారతి రెడ్డి , విజయ లక్ష్మి, పావని రెడ్డి , గోపాల్ రెడ్డి తో పాటు10 మండలాల అధ్యక్ష కార్యదర్శుల తోపాటు కార్యవర్గం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎందుకీ నిర్లక్ష్యం ..!

- మలుపుల వద్ద ప్రమాదాలకు గురవుతున్న వాహనాలు
- అధికారుల నిర్లక్ష్యంతోనే పెరుగుతున్న ప్రమాదాలు.
- మృత్యుకూడళ్లుగా బాలానగర్,రాజాపూర్ స్టేజీలు
- జాతీయ రహదారులపై అవసరం లేని చోట యూటర్న్‌లు
- మితిమీరిన వేగం ,నిర్లక్ష్యపు డ్రైవింగ్

నవతెలంగాణ - బాలానగర్



జాతీయ రహదారిపై నేషనల్ హైవే అథారిటీ అవసరం ఉన్నచోట జనం ఎక్కువగా ఉన్నచోట ఆయా గ్రామాల వద్ద ఫ్లై ఓవర్ నిర్మించకపోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాదు నుంచి కర్నూల్ ,రైచూర్ ,శ్రీశైలం రహదారుల పైన గ్రామాల వద్ద అవసరం ఉన్నచోట ఫ్లైఓవర్ నిర్మించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు.

బాలానగర్ మండల కేంద్రంలో శుక్రవారం బస్టాండ్ కూడలి వద్ద 44వ జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం సొంత రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడు గ్రామాలకు చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు.హైదరాబాదు నుండి లారీ ట్రైలను లోడ్ చేసుకొని వెళుతున్న డీసీఎం బాలనగర్ చౌరస్తా వద్ద ఆటోను తప్పించబోయి రోడ్డు దాటుతున్న వారిపై దూసుకెళ్లిన డీసీఎం ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. నాయకులు ప్రయాణికులు డిసిఎం ను తగలబెట్టారు విధి నిర్వహణలో పోలీసులు లేకపోవడంతో బ్రాడ్ గేట్లు నిర్మించకపోవడంతో ఫ్లైఓవర్ లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో ఉన్న కలెక్టర్లకు. ఎస్పీలకు దృష్టికి తెచ్చిన ఫలితం శూన్యం అయింది బాలానగర్ చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మించాలని గతంలో నేషనల్ హైవే అథారిటీకి గ్రామ సర్పంచులు ఫిర్యాదు చేసినప్పటికీ హైవే అధికారులు పట్టించుకోలేదు ఇప్పటికైనా నేషనల్ హైవే అథారిటీ బాలానగర్. రంగారెడ్డి గూడా, రాజాపూర్, ముదిరెడ్డిపల్లి గ్రామాలలో వద్ద ఫ్లైవుర్ వంతెనలు నిర్మించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు.

ప్రమాదకర ప్రాంతాలు

ఉమ్మడి జిల్లాలో అత్యంత ప్రమాదకమైన ప్రాంతాలు ఆర్టీఏ పోలీస్ అధికారులు గుర్తించారు.వాటిలో షాద్‌నగర్ ,ఎక్స్‌రోడ్, రాయికల్, బాలానగర్, బాలానగర్ చౌరస్తా దగ్గర,రాజాపూర్,ముద్దిరెడ్డిపల్లి, గొల్లపల్లి, కావేరమ్మపేట అర్అండ్‌బీ అతిథి గృహం ,జడ్చర్ల,భూత్పుర్ మునిరంగస్వామి ఆలయం, బూరెడ్డిపల్లి, మల్లెబోయినిపల్లి, దివిటిపల్లి, జానంపేట, జానంపేట, వేముల, కందూర్, అడ్డాకుల,వెల్టూర్, మోజర్ల,కనిమెట్ట, పాలెం, రాణిపేట ఎక్స్‌రోడ్,బీచుపల్లి,ఎర్రవల్లి కొట్టం ఇంజినీరింగ్ కళాశాల జింకలపల్లి, నారాయణపురం, బొరవెల్లి స్టేజి దగ్గర నిత్యం ఏదో ఒకటి ప్రమాదం జరుగుతుంది.ఇటు జాతీయ రహదారి -167పై గల కొత్తతండ, శంకరాయ పల్లి తండ, గంగాపూర్‌శివారులోని పత్తి మార్కెట్ యార్డు,మిడ్జిల్,ఊర్కొండ వద్ద బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి. అలాగే ఈ రహదారి పై కావేరమ్మపేట, కుర్వగడ్డపల్లి, రాణిపేట,మిడ్జిల్,బోయిన్‌పల్లి,గ్రామాల్లో వారాంతపు సంతలు జరుగుతాయి.

ప్రజల తీర్పు శిరోధార్యం

- పార్లమెంట్ ఎన్నికల్లో రెండు సీట్లు సాధిస్తాం
- చర్ల కోల లక్ష్మారెడ్డి మాజీ మంత్రి



నవ తెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బిఆర్ఎస్ పై అనేక తప్పుడు ప్రచారాలు చేశారు. అమలుకు సాధ్యం కానీ 412 హామీలు ఇచ్చారు. ఇప్పుడు శ్వేత పత్రం పేరుతో ప్రకటనలు చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రజల తీర్పు శిరోధార్యం. అందుకే ప్రజలను వాస్తవాలను తెలుసుకోమని చెబుతున్నాను. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ తన సత్తా చాటుతుంది. రెండు పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంటుందనీ మాజీమంత్రి చర్లకోల లక్ష్మారెడ్డి అన్నారు. నవ తెలంగాణ డైరీ ఆవిష్కరణ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాల కాలంలో అధికారంలోకి వచ్చిన మేము తెలంగాణను అగ్రస్థానంలో నిలబెట్టే ప్రయత్నం చేశాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం కోసం ఉచిత విద్యుత్తు అందించాం. రాష్ట్రంలో కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ప్రయత్నించాం. వృద్ధులకు వికలాంగులకు పింఛన్ 3000 అందించాం. ఇక రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాము. రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశాం. ప్రపంచమే నివ్వెర పోయేలా అభివృద్ధి చేస్తుంటే 2023 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పింది. అలవికాని అనేక హామీలు ఇచ్చింది. 412 హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టింది. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం రెండు లక్షల రుణమాఫీ ఇస్తామని 2500 మహిళలకు పింఛన్ ఇలా అనేక వాగ్దానాలు చేసింది. వీటిని ప్రజలు నమ్మారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ ను వదిలి ప్రజలు కాంగ్రెస్కు పట్టం కట్టారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్వేత పత్రంతో ఇల్లిల్లు తిరుగుతున్నారు. వాగ్దానాలు అమలు చేయడం సాధ్యం కాదన్న విషయం ప్రజలకు తెలిసిపోయింది. ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ అసలు రంగు బయటపడుతుంది.వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయదుందుభి మోగించడం ఖాయం.

పెండింగ్ బిల్లులు.. గుండెల్లో గుబులు

ప్రభుత్వం మారడంతో అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల మంజూరు అయోమయంలో ఉంది వీపనగండ్ల మండలంలో 14 గ్రామపంచాయతీలో కోట్ల రూపాయల బిల్లులు ఆగిపోగా వరకు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి ఆయా గ్రామాలలో సర్పంచులు, కాంట్రాక్టర్లు పలు రకాల పనులు చేపట్టారు. అవి పూర్తి యి ఏడాది దాటడం జరుగుతుంది

నవతెలంగాణ - వీపనగండ్ల



వీపనగండ్ల మండల పరిధిలోని గ్రామాల్లో బిల్లులు రావడంలేదు.ఇప్పటివరకు ఇంకా కూడా నిధులు మంజూరు కాలేదు ప్రభుత్వ మారడంతో వీరిలో ఆందోళన మొదలైంది గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మశాన వాటికల నిర్మాణాలు, మన ఊరు మన బడి పథకం కింద ఆయా పాఠశాలలో తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ నిర్మాణాలు చేపట్టారు. గ్రామాల్లో డ్రైనేజీ , సీసీరోడ్లు, సోఫిట్స్, వాటర్ ట్యాంక్స్, క్రీడా మైదానం, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు, పలు రకాల పనులు చేపట్టారు. విడతల వారిగా మంజూరు కావాల్సి ఉంది. కోట్లలో నిధులు మంజూరు అవుతున్నాయి అయితే ఇంకా చాలా పనులకు ఒక్కొక్క గ్రామ పంచాయతీకి లక్షల రూపాయల నిధులు విడుదల కావాల్సి ఉంది. ఈ నెల చివరితో తమ పదవీకాలం పూర్తవుతుందని ప్రజా ప్రతినిధులలో, కాంట్రాక్టర్లలో ఆందోళన నెలకొన్నది కనీసం ఖర్చు చేసిన నిధులైన ఇవ్వాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నుండి పంచాయతీలకు మంజూరు అవుతున్న అరకురా నిధులు ట్రాక్టర్ వాయిదాలు, గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలు, ట్రాక్టర్ డీజిల్ ఖర్చులకు కూడా సరిపోవడంలేదని సర్పంచులు వాపోతున్నారు. ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో ఆయా సంఘాలకు సంబంధించిన కమ్యూనిటీ ల నిర్మాణాలు , చెక్ డాం నిర్మాణాలు పనులు, ఇతర పనులు మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి శంకుస్థాపనలు చేపట్టారు . కానీ నేటికీ కొన్ని పనులు నేటికీ ప్రారంభం కాలేదు. ఈ ప్రభుత్వంలో ఆ పనులు చేపడతారా లేదా అని అయోమయంలో ప్రజలు ఉన్నారు. గ్రామాలలో వారు అప్పులు చేసి పనులు చేయగా కొన్నిచోట్ల పనులు పూర్తయిన బిల్లుల చెల్లింపు ఇబ్బందికరంగా మారింది. ఎంబి, కొలతల పుస్తకం రాయడం పూర్తయి ఎస్ టి ఓ చేసిన వాటికి సంబంధించి కోట్లలో బిల్లులు రావాల్సి ఉందని , ఇవే కాకుండా పనులు పూర్తయి ఎంబి రాయకుండా ఉన్నవి పెండింగ్ లో ఉన్నాయని సర్పంచులు, కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వస్తే తప్ప మంజూరు పై ఇప్పుడు ఏమి చేయలేమని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు.

బిల్లులు రాలేదు.



గ్రామంలో సోఫిట్స్ టాయిలెట్స్ వాటర్ ట్యాంక్ నిర్మాణం అంతర్గత రోడ్లు పనులు చేసాం అయినా బిల్లులు రాలేదు

రామేశ్వరరావు
సర్పంచ్ సంపత్ రావు పల్లి

కొత్త ప్రభుత్వం దృష్టి సారించాలి



కొత్త ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి తాము అప్పులు చేసి మరి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు నిర్వహించాం అయినా బిల్లులు విడుదల కాలేదు. ఒక్కొక్క సర్పంచ్ కు లక్షల రూపాయల వరకు బిల్లులు రావాల్సి ఉంది.

మౌలాలి సంగినేనిపల్లి సర్పంచ్

నిధులు విడుదల చేసి సర్పంచులను ఆదుకోవాలి

గ్రామాలల్లో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు అప్పులు చేసి గ్రామాలలో అభివృద్ధి పనులు చేశారు సకాలంలో బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలవుతున్నారు. అప్పులు తీర్చలేక ఆత్మహత్యలే శరణ్యమని గోడు వెళ్లగకుతున్నారు సర్పంచుల ఆర్థిక పరిస్థితి బాగాలేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

బాల గౌడ్, సీఐటీయూ మండల కన్వీనర్

'బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి'

నవతెలంగాణ-తలకొండపల్లి



తెలంగాణ ఉద్యమ నాయకుడు కల్వకుర్తి, ముద్దుబిడ్డ నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలని ప్రతి గ్రామంలో ఉద్యమకారులను, ప్రజా ప్రతినిధులను ఏకం చేసి బీఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చేందుకు ఎంతగానో కృషి చేశారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు బాణావత్ శంకర్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేసిన బాలాజీ సింగ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

నారాయణ పేట

సోమవారం | జనవరి 08, 2024 | www.navatelangana.com

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో గొర్రె చేన్నమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందింది. విషయం గ్రామ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ మండలాధ్యక్షులు డోకూరు ప్రభాకర్‌రెడ్డి, బాధిత కుటుంబానికి రూ. 3 వేలు అందజేశారు. ఎంపీటీసీ సునీత సుదర్శన్‌రెడ్డి రూ. 2 వేలు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సొప్పరి శ్రీనివాసులు, సొప్పరి రాము, నాయకులు అంజన్‌రెడ్డి, చంద్రయ్య, ఆంజనేయులు, ఎల్లయ్య, భీముడు, మల్లేష్, బాలస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమణారెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఇటికాల రమణారెడ్డి ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నట్టు ఆయన చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం చేపట్టిన సకల జనుల సమ్మెలో ఉద్యమ కారులతో సమానంగా ఉద్యమంలో పాల్గొనడంతో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రజల మనోభావాలను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించినట్టు రమణారెడ్డి తెలిపారు. ఈవిషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు త్వరలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కార్యాచరణను రూపొందిస్తామని హామీ ఇచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఉద్యమకారుల సన్మానం

నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా తెలంగాణ జేఏసీ నాయకులు కలిసి సన్మానించారు. అనంతరం ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని వారు కోరారు. ఉద్యమకారులందరికీ అభయ హస్తం స్కీములో భాగంగా 250 గజాల ప్లాటును ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పి రవీందర్ గుప్తా, గౌస్, ఎల్ జంగయ్య కలకొండ అంజయ్య, అబ్దుల్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-కొత్తూరు

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండలంలోని ఎస్‌బివల్లి గ్రామంలో బుధవారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మన ఊరి మనబడి కింద 23 లక్షల 50 వేల రూపాయలతో పాఠశాల భవనం, హెచ్ఎండిఏ 15 ఆర్థిక సంఘ నిధులు 25 లక్షల రూపాయలతో ప్రాథమిక వైద్య ఉపకేంద్రం భవనాలను ఆయన ప్రారంభించారు. నిధులు 45 లక్షల రూపాయలతో పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, సర్పంచ్ అంబటి ప్రభాకర్, ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, ఆగిరి రవికుమార్ గుప్త, ఉప సర్పంచ్ బాలరాజు, వార్డు సభ్యులు కడల శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, రాజు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికీ అయోధ్య శ్రీరాముని అక్షింతలు

- 22న దీపావళిలా జరుపుకుందాం

నవతెలంగాణ-మొయినాబాద్

500 సంవత్సరాల కళ నెరవేరనుందని మండలంలోని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. 22న శ్రీరాముని విగ్రహ ప్రతిష్టపన సందర్భంగా అయోధ్య నుంచి పంపిన అక్షింతలను మండలంలోని చిన్న షాపూర్ గ్రామంలో గ్రామస్తులందరూ ఐక్యతతో కూడి భక్తి శ్రద్ధలతో ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22న శ్రీరాముని సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంట దీపావళిలా వెలిగించాలని అనుకున్నరు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



శంకర్పల్లి మండలంలోని శేరిగూడ గ్రామంలో మైలారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్లమ్మ కళ్యాణోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్ భరత్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-శంకరపల్లి

పత్రికలు ప్రజల పక్షాన పోరాడాలి

- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ
- జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ

నవతెలంగాణ-కొత్తూరు

నవతెలంగాణ పత్రిక నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆమె 2024 నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర గొప్పదని అన్నారు. ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకు అందేలా పత్రికలు కృషి చేయాలని అన్నారు. సమస్యలను నిర్భయంగా వెలికి తీసి వార్తలు రాయాలని పేర్కొన్నారు. ఎవరి ప్రలోభాలకు లోను కాకుండా పనిచేయాలని సూచించారు. జర్నలిస్టులో సమాజంలో కీలక పాత్ర పోషించాలని అప్పుడే పత్రికల పట్ల ప్రజలకు గౌరవం పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, రైతు సంఘ



నాయకులు అంబటి కృష్ణయ్య, ఎమ్మె వెంకటయ్య, శ్రీకాంత్ తదితరులున్నారు.





సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆమనగల్

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని డీసీసీ అధికార ప్రతినిధి, ఎంపీటీసీల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూల బోకేలు అందజేసి శాలువాలతో సన్మానించినట్టు వారు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వ పరంగా సహకరించాలని ముఖ్యమంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చినట్టు వారు పేర్కొన్నారు.

కరాటేతో ఆత్మస్థైర్యం

- తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్స్ట్రాక్టర్ బాల్ రాజ్ మాస్టర్

నవతెలంగాణ-షాద్‌నగర్

కరాటేతో ఆత్మస్థైర్యం మెరుగుపడుతుందని, విద్యార్థులు కరాటేకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్స్ట్రాక్టర్ బాల్ రాజ్ మాస్టర్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని గ్రీన్ పార్క్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన 16వ నేషనల్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ నిర్వహించారు. అండర్ 12 కటాస్ విభాగంలో బృందావన్ కాలనీకి చెందిన ఉషశ్విని, యశ్వంత్, సాత్విక్‌లు మొదటి విజేతగా నిలిచారు. అండర్ 14 కటాస్ విభాగంలో మల్లికార్జున కాలనీకి చెందిన చరణ్, రెండవ విజేతగా యశ్వంత్‌లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బాల్ రాజు మాస్టర్ మాట్లాడుతూ కరాటే చేసే వారికి మంచి ఆరోగ్యం ఉంటుందని అన్నారు. కరాటే వలన



అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వారిని వారు కాపాడుకోవడానికి వీలు ఉంటుందని వివరించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేసి, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యూ మాంక్స్ కుంఫు చీఫ్ ఇన్స్ట్రాక్టర్ రమేష్ మాస్టర్, గారు జూనియర్ ఇన్స్ట్రక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





శేరిగూడలో ఘనంగా ఎల్లమ్మ కల్యాణోత్సవం

నవతెలంగాణ-శంకర్పల్లి

శంకర్పల్లి మండలంలోని శేరిగూడ గ్రామంలో ఆదివారం శ్రీ ఎల్లమ్మ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి భీమ్ భరత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి కళ్యాణంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. ఇంతటి ప్రతిష్ఠ కలిగిన ఈ ఆలయ అభివృద్ధికి తాను శాయశక్తులా అంకిత భావంతో కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, కొండకల్ సర్పంచ్ కాశీనాథ్ గౌడ్, కొండకల్ పెంటయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైలారం శ్రీనివాస్, గౌండ్ల రాములు గౌడ్, స్వామి గౌడ్, బిక్షపతి గౌడ్ కిష్టయ్య గౌడ్ మాణిక్యం గౌడ్, శేఖర్గౌడ్, నాగయ్య గౌడ్, గౌండ్ల రామదాస్, అశోక్గౌడ్ జీతయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్‌రెడ్డి, సీఐ కాశీ విశ్వనాథ్

నవతెలంగాణ-మంచాల

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్‌రెడ్డి, మంచాల సీఐ కాశీవిశ్వనాథ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సూపర్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని తెలిపారు. ఆటల్లో గెలుపు ఓటములు సమానంగా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు ఎడమ నరేందర్ రెడ్డి, ఎస్ఐ. లాలయ్య, ఏ ఎస్ఐ సతీష్, నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మంకాల దాసు, శ్రీనివాస్ గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, క్రీడా కారులు, ఆర్గనైజర్స్ ఏర్పుల వినయ్, మహేష్, మహేందర్, గడ్డం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇస్తేమాలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-పరిగి



ఆదివారం పరిగి మున్సిపల్ పరిధిలోని న్యామత్ నగర్‌లో జరుగుతున్న ఇస్తేమాలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసతులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీలు పాల్గొన్నారు.



గూడూరులో ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం ప్రారంభం

- ప్రారంభించిన సర్పంచ్ సత్తయ్య

నవతెలంగాణ-కొత్తూరు



మండలంలోని గూడూరు గ్రామంలో ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఆదివారం సర్పంచ్ సత్తయ్య ప్రారంభించారు. 15వ ఆర్థిక నిధులు, హెచ్ఎండిఏ నిధులు 25 లక్షల రూపాయలతో భవనాన్ని నిర్మించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం అందుబాటులోకి రావడంతో రోగుల కష్టాలు తీరనున్నాయని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వడ్ల యాదయ్య దీపిక సుధాకర్ రెడ్డి, గుండు సురేష్, మైలారం ఉషారాణి రవి, మైలారం యాదయ్య, బ్యాగరి సుమలత అశోక్, పెండ్లిమడుగు మంజుల లింగం గౌడ్, మున్నూరు శారద పద్మారావు, దేవరపు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురై ఓ వ్యక్తి మృతి

బడేంపల్లి గ్రామంలో ఘటన

నవతెలంగాణ-దోమ



పాము కాటుకు గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన దోమ మండల పరిధిలోని బడేంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పెద్దింటి బాబు(42) అనే వ్యక్తి పోలం నుంచి ఇంటికి వస్తున్న క్రమంలో ఇంటి సమీపంలో శనివారం రాత్రి ఓ పాము అతనిపై కాటు వేసింది. గుర్తించిన అతను కుటుంబ సభ్యులకు తెలుపగా, కుటుంబ సభ్యులు వెంటనే దిర్సంపల్లిలోని ఓ వ్యక్తి దగ్గరకు తీసుకెళ్లి వైద్యం అందించారు. తిరిగి ఇంటికి రాగా, అర్ధరాత్రి సమయంలో పాము కాటు వేసిన ప్రాంతం నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పగా, కుటుంబ సభ్యులు తిరిగి దోమలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. కానీ పాము విషం బాడీకి పారడడంతో అప్పటికే మృతిచెందాడు. మృతుడికి భార్య అమృతమ్మ ముగ్గురు కుమారులు ఉన్నాయి. అయితే మృతుడు గ్రామంలో తనకున్న వ్యవసాయ పోలంలో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. కుటుంబంలో పెద్దదిక్కుగా ఉన్న బాబు మృతి చెందడంతో భార్య, పిల్లలు కన్నీటి పర్యాంతమయ్యారు.



క్రిస్మస్ బహుమతులు అందజేత

నవతెలంగాణ-మొయినాబాద్

క్రిస్టమస్ పండుగ పురస్కరించుకుని మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు కాంగ్రెస్ నాయకులు క్రకిస్మస్ కిట్ (గిఫ్టులు) ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి బీమ్ భరత్, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ మాట్లాడుతూ కొన్ని అనివారిక కారణాలవల్ల క్రిస్టమస్ గిఫ్టులు లేటుగా ఇవ్వడం జరుగుతుందని తెలుపుతూ మండల పరిధిలోని క్రిస్టియన్ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలుగా తోడుంటూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి ఒక్క పథకాన్ని మండల ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు తమ్మలి మాణయ్య పీఏసీఎస్ చైర్మన్ చంద్రరెడ్డి, ఎంపీటీసీ రామ్ రెడ్డి, జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచులు బి సత్యనారాయణ, మల్లేష్ , వాసుదేవ్, రాములు, మాజీ ఎంపీటీసీ యాదయ్య, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి

- పథకాలు మంజూరు చేస్తామంటూ ఓటీపీ అడుగుతారు
- కరణ్‌కోట ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-తాండూరు రూరల్



ప్రజా పాలన. దరఖాస్తుల స్వీకరణలో రేషన్ కార్డు ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ ఇచ్చినందున దరఖాసుదారులందరూ జాగ్రత్తగా ఉండాలని కరణ్‌కోట్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కొందరు సైబర్ నేరగాళ్లు మీకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నాం మీకు ఓటీపీ వస్తుందని మాకు చెప్పాలని అడిగితే ఎలాంటి పరిస్థితుల్లో ఓటీపీ చెప్పొద్దన్నారు. ఓటీపీలు చెప్పారంటే మా అకౌంట్‌లో ఉన్న డబ్బులు పోతాయని తెలిపారు. అపరిచితులు ఫోన్ చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తులు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తారని, ఎవ్వరూ ఓటీపీలు అడగరని, అడిగిన చెప్పొంద్దన్నారు.



అక్షింతల వితరణ కార్యక్రమం

నవతెలంగాణ-పరిగి

ఆదివారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పరిగిలోని ఐదో వార్డులో అయోధ్య నుండి వచ్చిన అక్షంతలు వితరణ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

